నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 28, జనవరి 2024 | 16 పేజీలు



## శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




16లో...







## ప్రత్యేక అధికారుల నియామకాలకు

# హడావిడి!

- అధికారుల జాబితాలను ప్రభుత్వానికి పంపిన కలెక్టర్లు
- రేపు ఉత్తర్వులు వెలువడే అవకాశం
- పెండింగ్ బిల్లులు చెల్లించాలంటున్న సర్పంచ్‌లు
- ఆందోళన చెందుతున్న సర్పంచ్‌లు

వివరాలు 2లో..



ప్రభాతవార్త, సూర్యాపేట : దేశాభివృద్ధికి పల్లె సీమలు పట్టుగొమ్మలు. గ్రామాల అభివృద్ధిపైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పార్లమెంట్ తరహా ప్రభుత్వాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో అధికారాలు వికేంద్రీకరణ జరుగుతాయి. కేంద్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారాల వికేంద్రీకరణతో ఆయా స్థాయిల్లో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తుంటారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంది. సదరు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పల్లె సీమల అభ్యున్నతికి స్థానిక ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ప్రతి ఐదేళ్లకొకసారి గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయి. 2019లో ఎన్నికలు జరిగాయి. ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఎంత మాత్రం కనిపించడం లేదు. ప్రత్యేక అధికారుల నియామకానికి మొగ్గు చూపుతుంది.



- నాలుగేళ్ళుగా నలిగిపోతున్న సాదాబైనామాలు
- దుమ్ముపట్టిపోతున్న దస్త్రాలు
- నయా సర్కారుపై ఆశలు పెంచుకున్న అన్నదాతలు

వివరాలు 2 పేజీలో...

## సాగదీత ఇంకెన్నాళ్ళు ..

గుండాల, ప్రభాతవార్త : ముచ్చటగా నాలుగేళ్ళు గడిచిపోతున్న సాదాబైనామాల ధరఖాస్తులు రెవెన్యూ కార్యాలయంలోనే దుమ్ము పట్టి మునిగిపోతున్నాయి. కొండంత ఆశతో రైతుల నుండి గత పాలకవర్గం రైతుల నుండి సాదాబైనామా ధరఖాస్తులను స్వీకరించింది. ఇదిలా ఉంటే జూన్ 2,2014కు ముందు తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాల జరిపిన చిన్న, సన్నకారు రైతుల భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం సాదా బైనామాల కింద మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు నుండి ధరఖాస్తులు స్వీకరించింది. ఈ ప్రక్రియ 10 నవంబర్ 2020 వరకు కొనసాగింది. ముచ్చటగా నాలుగేళ్ళు గడిచిపోతున్న రైతుల నుండి స్వీకరించిన సాదాబైనామల ధరఖాస్తులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో నిత్యం అనేకమంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

## వీగిపోయిన అవిశ్వాస తీర్మానం



16లో..

- హాజరు కాని కౌన్సిలర్లు
- అవిశ్వాసం నెగ్గలేదని కలెక్టర్ వెల్లడి


# ప్రత్యేక అధికారుల నియామకానికై హడావిడి!

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక అధికారుల జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నారు. ఇప్పటికే వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఎక్కడ చూసినా ప్రత్యేక అధికారుల వివరాలను తీసుకుని ప్రభుత్వానికి పంపిన చర్చ వినిపిస్తుంది. ఈ నెల 29న ప్రత్యేక అధికారుల పాలనకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో సర్పంచ్‌ల్లో ఆందోళన మొదలైంది. బకాయి పడిన బిల్లులు వచ్చేదెలా అని తలలు పట్టుకుంటున్నారు. పదవీ కాలం ముగిసిన అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో తమకు న్యాయం జరుగుతుందా? పెండింగ్ బిల్లులు వస్తాయా అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు ఎవరిని ప్రత్యేక అధికారిగా నియమించాలి? ఉద్యోగుల కేడర్, సెల్ నెంబర్ తదితర సమాచారాన్ని మండల స్థాయిలో అధికారులు సేకరించి జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వనికి పంపినటుల సమాచారం. ఎక్కడ చూసినా ఇదే హడావిడి కనిపిస్తుంది. ప్రత్యేక అధికారులుగా నియామకం కాగానే గ్రామాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించాల్సి ఉంటుంది. సర్పంచ్‌ల నుండి పూర్తి రికార్డులను స్వాధీనం చేసుకోవాలి. ప్రత్యేక అధికారుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలన్నింటిని ప్రత్యేక అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రత్యేక అధికారులుగా ఎంపిడివోలు, పంచాయితీరాజ్‌శాఖ, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు, మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వ్యవసాయశాఖ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్‌లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఎంఈవోలు, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు, పశు వైద్యాధికారులు, గెజిటెడ్ హెడ్మాష్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్లను సైతం ప్రత్యేక అధికారులుగా నియమించే పనిలో ప్రభుత్వం ఉంది. పరిస్థితులను గమనిస్తే ఎన్నికలు మాత్రం ఇప్పుడు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. పదవీకాలం గడువు దగ్గర పడతున్నా కొద్ది సర్పంచ్‌ల్లో టెన్షన మొదలైంది.

ఇప్పటికే గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిగావించారు. రెండేళ్లుగా బిల్లులు చెలిలచంకపోవంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయితీభవనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు సెగ్రిగేషన్ షెడ్లు, క్రీడా మైదానాలు, సీసీ రోడ్లు మరెన్నో అబివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసిన సంగతి తెలిసందే. అప్పులు తెచ్చి పనులు చేయగా వడ్డీ పెరుగుతూ పోతుంది. బిల్లులు చెల్లించకపోతే వడ్డీ మరింత పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదురోకవాలిస వస్తుందని పలువురు సర్పంచ్‌లు వాపోతన్నారు. పదవీ కాలం పొడిగింపుపై నేటికీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో సర్పంచ్‌ల ఓఆందోళన పెంరిగింది. ప్రత్యేక అధికారులు వస్తే బకాయి పడ్డ బిల్లులు చెల్లించడం కష్టసాధ్యమంటున్నారు. ఆదాయ వనరులు తక్కువగా ఉన్న గ్రామాల సర్పంచ్‌లు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఒక్కకక గ్రామపంచాయితీలో రూ. 5-10 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. బిల్లులు రాక తెచ్చిన అప్పుకు వడ్డీ చెల్లించలేక పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో పె ండింగ్ బిల్లుల చెల్లింపు విషయమై సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్ శాఖ మంత్రిని కలిసి విన్నవించారు. బిల్లులు చెల్లిస్తామని ప్రభుత ్వం కూడా హామీ ఇచ్చింది. పదవీ కాలం ముగిసే లోపు బిల్లులు చెల్లిస్తే ఆ తరువాత ప్రత్యేక అధికారులను నియమించుకున్నప్పటికీ తమకు ఇబ్బంది లేదంటున్నారు. కొన్ని రోజులు నిధుల వ్యయంపై ఫ్రీజింగ్ పెట్టడంతో పెండింగ్ బిల్ ్లలు మరింత పెరిగాయి. కేంద్ర ప్రభుత ్వం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామపంచాయితీల ఖాతాలలో జమ కావడంతో కొంత మేరకు సర్పంచ్‌లు ఉపశమనం పొందారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదవీ కాలం ముగియగానే పరిసి ్థతి ఏమిటా అని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ ఎన్నికల కారణంగా గ్రామపంచాయితీలకు గ్రామపంచాయితీ ఎన్నికలు కూడా వాయిదా వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ప్రత్యేక అధికారుల నియామక హడావిడి స్పష్టం చేస్తుంది. బకాయి పడిన పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత ్వం ఏమి చేయనుందో వేచి చూడాలి.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతిపత్రం అందజేత



**చిట్యాలరూలర్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన టిజెఎసి చైర్మన్ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఆచార్య కోదండరాం నూతనంగా శాసన మండలి సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ సమగ్ర కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ కోదండరాంను హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష కింద గత 20ఏళ్ళుగా భవిత/ఐఇఆర్‌పి కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఐఇఆర్‌పి పేరుతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తగిన విద్యార్హతల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించేందుకు కృషిచేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం భర్తి చేయాలనుకున్న 1523 (796 ఎస్టీజి, 727 స్కూల్ అసిస్టెంట్) స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల్లో ఐఈఆర్‌పిలను క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన ఈవిషయం తన దృష్టిలో ఉందని దివ్యాంగ విద్యార్థులకు మీరు అందించే సేవలు అమూల్యమన్నారు. 1523 పోస్టుల్లో క్రమబద్ధీకరణ చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను నేరుగా తీసుకెళ్ళేందుకు సమయాన్ని తీసుకుంటానని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మల్లేశం, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాగదీత ఇంకెన్నాళ్ళు ..

మొదటి పేజీ తరువాయి

ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై సాదా బైనామాల ధరఖాస్తులకు మోక్షం లభిస్తుందని కొండంత ఆశతో పలువురు అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం 2016లో సాదాబైనామాలకు శ్రీకారం చుట్టింది. దీనితో అనేకమంది లబ్ధిదారులకు ఉపశమనం కలిగించినప్పటికి రెండు దఫా 2020లో మరోమారు సాదాబైనామాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అక్టోబర్ 23,2020లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ ప్రక్రియలో సాదాబైనామాల ధరఖాస్తులను ఎలా పరిష్కరించుకోవాలో స్పష్టతనివ్వకపోవడంతో అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సాదాబైనామాల ధరఖాస్తులు మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్నప్పటికి సదరు భూములు దర్జాగా ధరణి పోర్టల్ ద్వారా ఇతరులకు అమ్ముకుంటున్న అడ్డుకట్ట వేసే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద రైతులను అక్కున చేర్చుకోవడానికి రైతుల నుండి సాదాబైనామాల రూపంలో సేకరించిన ధరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయాలలోనే కాగితం కట్టలుగానే నేటికి మూలుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1,23,864 ధరఖాస్తులను మీ సేవా కేంద్రాల ద్వారా స్వీకరించారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15,993 ధరఖాస్తులను స్వీకరించారు. ఇందులో అత్యధికంగా అడ్డగూడూరు మండలంలో 2440 ధరఖాస్తులు నమోదయ్యాయి. అదే గుండాల మండలంలో 1718 మంది రైతులు సాదాబైనామాలో నవంబర్ 10 లోపు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల వారీగా వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేయిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## తాళ్లవెల్లంల గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్



**చిట్యాలరూలర్, జనవరి 27, ప్రభాతవార్త:** తాళ్ళవెల్లెల్లం గ్రామాభివృద్ధికి గత ఐదేళ్ళుగా శక్తి వంచన లేకుండా కృషి చేశానని ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలో తాళ్ళవెల్లెంల గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామానికి అనేక రకాల నిధులు, గ్రాంట్లు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశానన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో తనకు ప్రత్యేక్షంగా పరోక్షంగా సహకరించిన అధికారులకు, పాలకవర్గ సభ్యులకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ రవీందర్‌గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యలకు శాలువాలు కప్పి పలువురు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పామనగల్లు అంజయ్య, పంచాయతీ కార్యదర్శి కర్నూరి మాధవరెడ్డి, వార్డు సభ్యులు ఏరుకొండ శోభారాణి, నల్లవెల్లి వినోద, గుణగంటి కుమారస్వామి, గుండోజు స్వామి, గట్టోజు గిరిబాబు, కొమ్మనపల్లి సహదేవి, బత్తుల శిరీష, చెరుపల్లి రమేష్, మాలిగ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ జోగు లింగస్వామి, అంగన్వాడీ టీచర్లు జంపాల నాగమణి, కొగోరి మంజుల, వైద్యురాలు సుజిత, ఆశ కార్యకర్తలు, కొమనపల్లి రేణుక, నల్లవెల్లి విజయ, పంచాయతీ సిబ్బంది నల్లవెల్లి నర్సి ంహ్మా, దొడ్డి లింగస్వామి, పామనగల్లు రాములు, నక్క స్వప్న, నల్లవెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



**మోతె, 27 జనవరి, ప్రభాతవార్త :** మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామంలో 1.50 లక్షల రూపాయలతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా రాత పూర్వకంగా విద్యుత్ అధికారులకు ఇవ్వాలన్నారు. విద్యుత్ అధికారులు ఏ గ్రామంలో కరెంటు సమస్యలు ఎదుర్కొంటున్నారో ప్రత్యేకంగా చెప్పాలని అన్నారు. అదేవిదంగా విబలాపురం, అప్పన్నగూడెం డబుల్ బెడ్‌రూంలలో ఉ్న కరెంటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ పాల్‌రాజ్, డిఈ వెంకట కృష్ణయ్య, ఏడి ఇ. వినోద్‌కుమార్, ఏఈ శాంతి, ఎంపిపి ముప్పాని ఆశ, సర్పంచ్ ఎల్లయ్య, మండల నాయకులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మైనంపటి గురువారెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, కృష్ణరెడ్డి, కంద్య నాయక్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు నవీన్, సంజీవ, చిరంజీవి, సైదులు, భాస్కర్, రవీందర్, దేవేందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన పుష్పక్క

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బోడ లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. శనివారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం చేశారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి : గొలనుకొండ భాస్కర్

*బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త*

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండంలోని రాఘవాపురంలో కమ్యూనిటి భవన్‌లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్, జిల్ల యూత్ అధ్యక్షులు గొట్టికొప్పుల నవీన్, జిల్లా అధ్యక్షురాలు బండిరాల సుశీల, మండల యూత్ అధయ క్షులు అంబటి పరుశురాంల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, సౌత్ జోన్ కన్వీనర్ గొలనుకొండ భాస్కర్‌లు, గాండ్ల బాలరాజు, బొమ్మరాజు కృష్ణలు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో రజకుల రిజర్వేసన్‌పై ప్రగించారని, అదే అనుభవంతో అసెంబ్లీలో తీర్మాణం చేయాలన్నారు. ఈ సదంర్భంగా మహాదేవ్‌పూర్ గ్రామానికి చెందిన గాండ్ల అశోక్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా, బీబీనగర్‌కు చెందిన గొలనుకొండ శేఖర్‌ను మండల



ఇంచార్జీగా నియమించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జూపల్లి నర్సింహా, అంబటి అంజయ్య, మరిపల్లి శ్రీను, పాండురాజు, నర్సింహులు, అంబటి చంద్రయ్య, గొలనుకొండ పాండు, కిషన్, రాంబాబు తదితరులున్నారు.

## నేడు పొనుగోడులో వజ్రోత్సవ వేడుకలు

**– 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు**

**– పూర్వ విద్యార్థుల సహకారంతో వజ్రోత్సవ వేడుకలు**

*గరిడేపల్లి,జనవరి 27 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు ఏర్పడి 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పొనుగోడు గ్రామానికి దక్కిన అరుదైన అవకాశాన్ని పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. పొనుగోడు గ్రామంలో 1948వ సంవత్సరంలో ఉర్దు మీడియంతో ప్రారంభమైన పాఠశాల 1952లో తెలుగు మీడియంగా రూపుదిద్దుకుంది. అనంతరం ఈపాఠ శాలలో విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడ్డారు. ఈపాఠశాలలో చదువుకున్న 1100మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు జడ్జిలు, డాక్టర్లు, సాఫ్ట్‌వేర్‌లు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లుగా వివిధ ప్రదేశాల్లో పనిచేస్తున్నారు.వీరితో పాటు 55మంది సాఫ్ట్‌వేర్లు



ఇతర దేశాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. ఈవజ్రోత్సవ వేడుకలను పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, మహిళా సంఘాలు, రాజకీయనాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వజ్రోత్సవ కమిటి కోరుతున్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**: ఎమ్మెల్యే కోమటిరెడ్డి**


*చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక 16వ వార్డులోని నాగుల కుంట నుంచి బంగారిగడ్డ చివరి వరకు రూ.కోటితో నిర్మించిన సిసి రోడ్డును ఆయన శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ప్రారంభించారు. వేద పండితుల మంత్రోత్సవాలతో ఘన స్వాగతం పలికిన అనంతరం రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలతో సంబంధం లేదన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి పూర్తి స్థాయిలో అవగాహన ఉందని, గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లా తరహాలో మునుగోడులోని చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, లింగస్వామి, బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కొయ్యడ సైదులు, ఎండి.బాబా షరీఫ్, సుల్తాన్ రాజు, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, బోయ దేవేందర్, చింతల సాయిలు, పెద్దగోని రమేష్‌గౌడ్, కాలనీ వాసులు తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణం కోసం విరాళం

*బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రాజగోపురం–విమాన గోపురం, తదితర కట్టాడాల కోసం రామాంతాపూర్‌కు చెందిన ఏరువ బాలరాజు, చంద్రకళ, సౌమ్య, ప్రశాంత్, సాలమ్మల కుటుంబ సభ్యులు సమకూర్చిన రూ.51,116లను వెంకిర్యాల గ్రామానికి చెందినాకుల ప్రభాకర్, రమాదేవి, ఉదయ్‌కుమార్‌లు సమకూర్చిన రూ.50116 లను, చెరుకు కుమార్, లత, మధు, అనూష, శ్రావ్యశ్రీ, బాలమ్మలు సమకూర్చిన, రూ.51,116లు. వెంకిర్యాల గ్రామానికి చెందిన చింతల భూపాల్‌రెడ్డి, లావణ్య, మేఘనారెడ్డి, వినయ్‌రెడ్డి, భారతమ్మలు సమకూర్చిన, రూ.51,116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మి పద్మావతి– శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ కార ్యక్రమంలో బచ్చు అశోక్ కుమార్, సోమ్ రమేష్, డబీ్బకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, అర్చకులు సముద్రాల శ్రీనాథచార్యులు, మడుపు రాకేష్, జిల్లపల్లి లక్ష్మీనారాయణ, సిలువేరు భానుప్రసాద్, సాంబ లక్ష్మయ్య, ఆకుల మురళి, శ్రీధర్, జంగ బుచ్చయ్య, మార్త కృష్ణ, లక్ష్మయ్య తదితరులున్నారు.



## గ్రంధాలయంలో క్విజ్ పోటీలు

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*



స్థానిక శాఖ గ్రంధాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని గ్రామ స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రజ్ఞ హైస్కూల్, మోడల్ స్కూల్, పబ్లిక్ స్కూల్, కెజిబివి, జిల్లా పరిషత్ పాఠశాల నారాయణగూడెం నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు రెండవ బహుమతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారిణి దేవబత్తిని లలితాదేవి మాట్లాడుతూ కి ్వజ్ పోటీలు విద్యార్థుల్లోని జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు జయలక్ష్మి, సతీష్, బాబూరావు, అంబేద్కర్, మురళీమోహన్, నిర్వాహకులు జిల్లేపల్లి మహేష్, గోపాల్‌రెడ్డి, గండు సతీష్, చైతన్య, ఈశ్వర్, పవన్, పాఠకులు మోహన్, చైతన్య, మల్లిఖార్జున్, మురళి, రాకేష్, నవీన్, సిబ్బంది అనంతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 27:*



విద్యార్థులకు అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు హాలియాలోని అకాంక్ష పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ తెలిపారు. శనివారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక్క రోజు పరిపాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై అవగాహన పెంచుకొని చక్కని అభినయాన్ని ప్రదర్శించారన్నారు. గవర్నర్‌గా మోక్షశ్రీ, ముఖ్యమంత్రిగా వై.సంజయ్, డిప్యూటీ సీఎంగా తిప్పన సాత్విక్‌రెడ్డి, ఐటీ మంత్రిగా గౌరు గౌతం, ఎమ్మెల్యేగా ఫణింద్ర, ఎమ్మెల్సీగా గణేష్, కలెక్టర్‌గా జగతి, జాయింట్ కలెక్టర్‌గా గీతారెడ్డి, డీఈవోగా లోకేష్ొడ్డి, ఎస్పీగా మేకల బ్రహ్మం, ప్రధానోపాధ్యాయులుగా రిషితారెడ్డిలుగా చక్కగా వ్యవహారించారు. కార్యక్రమంలో మహ్మద్ కరీం, నూకల సతీష్, గుండు రాజు, అవుల చంద్రశేఖర్, నరేష్, కార్తీక్, మధు, మురళి, మంజుల, రజియా తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయు టీఎస్ డైరీ, క్యాలెండర్ అవిష్కరణ

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 27:*



అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ అధ్వర్యంలో సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు శనివారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిధి గృహంలో అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు వినూత్నమైన రీతిలో భోదన చేస్తూ ఉపాధ్యాయులు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మంచికంటి మధు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగౌతమ్, మారం రవీందర్, మొక్క పరుశురాంగౌడ్, నరందాసు దుర్గాప్రసాద్, మేదరి దేవేందర్, కుంచం హరివర్ధన్, శ్రీకళారాంమూర్తి, కుందూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

*చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక మోడల్ స్కూల్ వద్ద పిఆర్‌టియు టిఎస్ 2024 నూతన క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు వర్కాల కిషోర్, రేగట్టే రాజిరెడ్డిల ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మోటె సత్తయ్య, సీనియర్ నాయకులు బీమిడి ఉపేందర్‌జీ, కెఆర్.మాధవరెడ్డి, భాస్కర్, పి.కృష్ణ, శివకుమార్, వెంటకయ్య, ప్రసాద్ తదితరులున్నారు.



# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 5, 6 తేదీల్లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి కోరారు. శనివారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర బడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రూ. 2 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. దేశ వ్యాప్తంగా బిసి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరమన్నారు. దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన కూడా చేపట్టాలని, కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలన్నారు. పార్లమెంట్, రాజ్యసభ సభ్యులతో పాటు శాసనసభ్యుల సంఖ్యలో బిసిల వాటా దక్కే విధంగా



ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు 56 శాతం వాటా ఇవ్వాలన్నారు. ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో పాటు పలువురు రాష్ట్ర, జాతీయ నాయకులు హాజరు కానున్నందున బిసిలంతా ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*


రవాణా రంగ కార్మికులకు గీత,నేత కార్మికుల వలె నెలకు రూ. 4500 నిరుద్యోగ భృతి ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నేలమర్రి తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు నష్టం చేసే కేంద్రంలో ఉన్నటువంటి భారత న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 106(1)(2) ఎత్తివేయాలని ఈ శిక్షల ద్వారా ప్రమాదం జరిగిన సమయంలో రక్షణ కోసం స్పాట్‌లో డ్రైవర్ వెళ్లిపోతే అటువంటి ఘటనలకు హిట్ అండ్ రన్ ఏడు లక్షల వరకు జరిమానా, 10 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే డ్రైవర్ల బతుకులు జైలుపాలు అవుతాయని హిట్ అండ్ రన్ రద్దు చేయాలని డిమాండ్ చేశార. మహాలక్ష్మి పథకం వలన ఉపాధి కోల్పోతున్న ఆటో క్యాబ్ డ్రైవర్లకు గీత నేత బిడి



కార్మికులకు ఇస్తున్నట్లుగా రూ. 4500 జీవన భృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, లారీ డ్రైవర్లు ఈదయ్య, వీరబాబు, వెంకన్న, వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు మహేష్, గోపి, నాగేశ్వరరావు, సోమన్న, బోసు, రవి, లక్ష్మణ్, జాను, వెంకటేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతోనే అభివృద్ధి

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*



ముందస్తు ప్రణాళికతోనే అభివృద్ధి పనులు చేపట్టడం సాధ్యపడుతుందని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తుగా పనుల అంచనా వ్యయాన్ని సిద్ధం చేసుకోవాలని, పని ప్రదేశాలను గుర్తించాలని, అధికారుల నుండి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, తహసీల్దార్ హేమామాలిని, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిటిసిలు పల్లా నర్సిరెడ్డి, గోలి సునీత, గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, గుండు శ్రీనివాస్, శెట్టి జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*

ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలతో పాటు కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తిపరంగా ప్రమాదం జరిగి మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు గ్రామపంచాయితీ తీర్మానం ఆధారంగా ఎక్స్‌గ్రేషియా రూ. 10 లక్షలు నెల రోజుల్లోపు ఇవ్వాలనానరు. జనగాం జిల్లాకు పాపన్న జిల్లాగా పేరు మార్చాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు రూ. 4 వేలు చేయూత పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలని, గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచాలని, కార్పోరేషన్‌కు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. ఒక్కొక్క కల్లు దుకాణానికి ఐదెకరాల భూమి ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# భాదితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**మునగాల, జనవరి 27 ప్రభాతవార్త ;** మండల కేంద్రానికి చెందిన విశ్రాంత విద్యుత్ ఉద్యోగి బంగారపు వీరబ్రహ్మాచారి ఈ నెల 19వ తేదీన గుండె పోటుతో మృతి చెందడంతో శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సదరు భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా టిఆర్ఎస్ యువజన నాయ కులు కుప్పిరెడ్డి నవీన్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరా మర్శించారు. నవీన్‌రెడ్డి ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భాదిత కుటుంబాలకు పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, సహకార సంఘ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, కృష్ణ, లక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన ప్రజ్ఞ విద్యార్థులు

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*

మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రజ్ఞ హైస్కూల్ ప్రథమ బహుమతికి ఎంపికైనట్లు చెకుముకి నిర్వాహకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎ. సందీప్, మున్ని, మేఘన, శ్రావణి గ్రూప్‌నకు మండల ప్రథమ బహుమతిని గెలుపొందారు. ఫిబ్రవరి 3న జిల్లా స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. అదే విధంగా పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు గ్రంధాలయంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంధాలయ అధికారిణి దేవబత్తిని లలితాదేవి చేతుల మీదుగా అవార్డులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి మహేష్, గోపాల్‌రెడ్డి, గండు సతీష్, చైతన్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






# విజేతలకు బహుమతుల పంపిణీ

*కోదాడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త*



శాస్త్రీయ వైఖరులు పెంపొందించడంలో జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినంద నీయమని ఎంపిపి మల్లెల రాణి, మండల విద్యాధికారి సలీం షరీఫ్‌లు అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి బాలుర ఉన్నత పాఠశాల కోదాడ, పాలారం ఉన్నత పాఠశాల, ది ్వతీయ బహుమతి శాంతినగర్, వాయిలసింగారం ఉన్నత పాఠశాలలు పొందాయి. ఈ కార్యక్రమంలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ డివిజన్ భాద్యులు డిఎన్ స్వామి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ గణిత ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థి యోషిత్‌నాయుడు తెలుగు మీడియం నందు ప్రథమ బహుమతి పొందాడు. ఈ సందర్భంగా ఎంఈవో సలీం షరీఫ్, ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థి యోషిత్‌నాయుడు, గణిత ఉపాధ్యాయులు పాండురంగాచారి,బోసు,వేణుకుమార్‌లను అభినందించారు.

# తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థి ప్రదర్శన ఎంపిక

*కోదాడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త*



రాజ్య శాస్త్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 జిల్లా సైన్స్‌ఫేర్ తెలంగాణ రాష్ట్ర సాంకేతిక మండలి హైద్రాబాద్ వారి ఆదేశానుసారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ప్రదర్శనలో స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థి జి. సాయి అభిరామ్ ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ మిషన్ ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. భూక ంపాల నుండి ఇతర భూమి కుంగుబాట్ల నుండి బ్రిడ్జిలను రక్షించుకొనుటలో భాగంగా ఈ హైడ్రాలిక్ మిషన్ ప్రయోగాన్ని ఏర్పాటు చేసి ప్రదర్శన చేసినట్లు సాయి అభిరామ్ తెలిపారు. హైడ్రాలిక్ బ్రిడ్జిలను నిర్మించినట్లయితే ప్రస్తుతం కాళేశ్వరం డ్యామ్ వద్ద పిల్లర్ల కుంగుబాటును నివారించవచ్చని తెలియజేయుచున్నారు. ఈ ప్రయోగాన్ని ప్రదర్శించుటకు గైడ్ టీచర్‌గా సిహెచ్. పావని వ్యవహరించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సాయి అభిరామ్, గైడ్ టీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్ జానకిరామయ్య, ఇంచార్జి ఝాన్సీ, నవ్య, సెక్రటరీ సంతోష్, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ఎల్ఎన్, ఎస్ఎన్ఆర్, ఖయ్యూమ్, రేణుక, సోమానాయక్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# ధరఖాస్తుల ఆహ్వానం

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల కొరకు ఆసక్తి గల విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జగత్ పల్లి, పెద్దగూడెం, గౌస్కొండ గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలను, దోతిగూడెం గ్రామంలో యాదవ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, ప్రధానంగా నారాయణగిరి నుండి దేశ్ముఖి వరకు, పిల్లాయిపల్లి నుండి జూలూరు వరకు రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామని, పిల్లాయి పెల్లి కాలువ మరమ్మత్తులకై, గుర్రపు డెక్క ఆకు తొలగించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో వీరబాయి, గ్రామ సర్పంచ్‌లు పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, నోముల ఎల్లారెడ్డి, మన్నే పద్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు లవ కుమార్, నాయకులు గుణగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సాధనలో భాగంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని పలు సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందించి విన్నవించారు. తమ ద్వారా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ని హైదరాబాద్‌లోని సెక్రటేరియట్లో కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. దీనికిమంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

పెన్‌పహాడ్,27 జనవరి,ప్రభాతవార్త: మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో తెలుగుమీడియం విభాగంలో మండల పరిధిలోని లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దూదిపాల మేఘన, గుండు అక్షయ్,గుండు రుచితలు గెలుపొందగా, వీరికి గైడ్ టీచర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి,శోభనలు వ్యవహరించారు. బహుమతులు పొందిన విద్యార్థులను , గైడ్ ఉపాధ్యాయులను పాఠశాల బృందం అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 8నుండి 10వ తరగతి విద్యార్థులకు చెకుముకి పోటీలను నిర్వహించారు. లింగాల,పెన్‌పహాడ్,గాజుల మల్కాపురం, అనాజిపురం, అన్నారం,ట్రిడ్డి గ్రామాల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు సైన్స్ బుక్స్ పంపిణీ చేశారు. ఎంఈవో నకిరేకంటి రవి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, లింగయ్య, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల నమస్తే తెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావు తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మరణించింది. శనివారం పెద్దపల్లి జడ్పిచైర్మన్ పుట్ట మధూకర్ నమస్తే తెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావుతోపాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాత్రికేయుడు శ్రీధర్‌రావుతోపాటు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు, నాయకులు సతీష్, చల్ల సమ్మయ్య తదితరులున్నారు.

## నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్త

-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్త అని భువనగిరి శాసన సభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండలం కేంద్రంలో వార్త రిపోర్టర్ పెరుమాండ్ల అశోక్ ఆధ్వర్యంలో వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. వార్త పత్రిక ప్రజలకు, అధికారులకు వారధిలో పనిచేస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తుందని అన్నారు. వార్త పత్రిక మరింత అభివృద్ధి చెంది, ప్రజలందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో వీరబాయి, గ్రామ సర్పంచ్‌లు పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, నోముల ఎల్లారెడ్డి, మన్నే పద్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు లవ కుమార్, నాయకులు గుణగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి చేరుకున్న వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గుండ్ర జ్యోతి పాదయాత్ర

ఆత్మకూర్,27 జనవరి,ప్రభాతవార్త:



వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గుండ్ర జ్యోతి చేపట్టిన భూపాలపల్లి నుండి తిరుపతికి పాదయాత్ర శనివారం ఆత్మకూరు మండలానికి చేరుకుంది. మండలంలోని నెమ్మికల్ గ్రామంలో గల దండు మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూపా లపల్లిలో నిర్మించ తలపెట్టిన వెంకటేశ్వరస్వామి ఆలయం ఒక సంవత్సర కాలంలోనే అత్యంత అద్భుతంగా నిర్మాణం జరిగిందని,అందుకే తాను మొక్కుకున్నట్లుగా భూపాలపల్లి నుండి తిరుపతికి పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. కాగా పాదయాత్ర 8వ రోజు ఆత్మకూరు మండలంలోని దండు మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ పాదయాత్ర తిరుమల వెంకటేశ్వర స్వామివారిని చేరేంతవరకు దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. తనతో పాటు మరో 10మంది భక్తులు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. నెమ్మికల్‌లో జరిగిన పాదయాత్రలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సైతం పాల్గొన్నారు.

## జపాన్ నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాల అవకాశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జపాన్ నర్సింగ్ ఉద్యోగాల కోసం 22 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఎఎన్ఎం డిప్లమా హోల్డర్లు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి నెలకు లక్షా 50వేల నుంచి లక్షా 80వేల వరకు అందించబడుతుందని, ఇతర వివరాలకు 8919047600, 9573945684, 6302292450 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల మృతి చెందిన బూతం లింగస్వామి కుటుంబానికి సరళ మైసమ్మ ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతుగా సమకూర్చిన రూ.16 వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అర్ధం జనార్ధన్‌రెడ్డి, ప్రతినిధులు తదితరులున్నారు.

## వ్యక్తిత్వానికి వికాసానికి యోగ ఉపయోగపడుతుంది

చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త:

వ్యక్తిత్వ వికాసానికి యోగ శిక్షణ ఉపయోగపడుతుందని బిక్షమయ్య అన్నారు. శ్రీ సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమం ఈనెల 29,30 తేదీల్లో చిట్యాల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు. పట్టణంలోని విజిఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంతర్ముఖ యోగ శిక్షణ, 30వ తేదిన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మహిళా వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణ కార్యక్రమం ఉంటుంది. పూర్తి వివరాలకు 8977383522 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## జిల్లా కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలి

చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త:

టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ప్రస్తుత కార్యవర్గ సమావేశాలను శాలిగౌరారం ఈనెల 28న నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకు ఉపాధ్యాయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను విజయవంతం చేయవలసిందిగా చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు బొప్పని యాదయ్య, కార్యదర్శి ఏశమల్ల నాగయ్యలు పిలుపునిచ్చారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం

గుర్రంపోడ్, జనవరి 27, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన వెంకటయ్య ముదిరాజ్ శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యులకు ఆసరగా ఉండేందుకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని పోచంపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ తరపున అన్నదానం చేయడానికి ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. అహం బ్రహ్మస్మి భావనతో తనలో దైవత్వాన్ని అలవర్చుకొని ధానధర్మాలు చేస్తున్నట్లు పాండురంగారెడ్డి తెలియజేశారు. బుసిరెడ్డి ఫౌండేషన్ తరపు నుండి సహాయం కోరదలచినవారు 95817 42356/ 70752 24027 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించవలసినదిగా తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేత

చిట్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో డివైఎఫ్‌వై ఎస్ఎఫ్ఐ మహిళా సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచ్చిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ సమావేశాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత యువత, విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాల ప్రభ్యుం వెలికితీసి తగిన ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆయా సంఘాల నాయకఉలు అభినందించారు. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడా రంగంలో రాణించాలని కోరారు. గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే క్రీడలకు సహకరించిన



దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్‌రాష్ట్ర కమిటి సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు అరూరి శ్రీను, నెల్లికంటి నరసింహ, ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ్మా, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు నాతి వెంకటరామయ్య, సాయి,విజయ్‌కుమార్, కిరన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళా శక్తి సమ్మేళనం

నల్లగొండ అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:



ఈనెల 28వ తేదిన నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల గుండగోని మైసయ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 9.30 ని.లకు మహిళా శక్తి సమ్మేళనంను నిర్వహించారు. మహిళా శక్తి సమ్మేళన కార్యదర్శి డాక్టర్ సిందూర తెలిపారు. శనివారం పట్టణంలోని సింధూర హాస్పిటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శక్తి సమ్మేళనంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మహిళల్లో చైతన్యం కలిగించడం కోసం, సాంస్కృతిక కుటుంబ విలువలు పరిరక్షించడం దేశ సమగ్ర అభివృద్ధిలో మహిళలని భాగస్వామ్యం పెంచడం, మహిళలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అనే ఉద్దేశంతో మహిళా శక్తి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకురాలు నన్నూరి లత తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండ ఎస్పి చందనా దీప్తి పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని విద్య, వైద్య సామాజిక, ధార్మిక, ఉద్యోగ, సేవ, వ్యాపార, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ఉన్నటువంటి మహిళలు పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో హైమావతి, తులసి, జ్యోతి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కేతేపల్లి, జనవరి 27,ప్రభాతవార్త:

కేతేపల్లి మండల కేంద్రంలో కెవిపిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కేతేపల్లి మండల ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయినటువంటి కులవివక్షతకు వ్యతిరేకంగా మహనీయుల పోరాట స్ఫూర్తితో కుల వివక్షతను రూపుమాపటం కోసం సమాజంలోని పౌరులందరూ కృషి చేయాలి అని అన్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెంది కృత్రిమ మేధస్సుతో రోబోలను తయారు చేసే యుగంలో కూడా సమాజంలో కులవివక్షత పాటించడం దుర్మార్గమైన విషయమన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ దేవసహాయం



రైతు సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ కందాల ప్రమీల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జచిన్న వెంకులు పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి వంగూరి వెంకన్న, పిసి అమ్జద్ బౌరోజు ఇందిర నాగమణి మొదలగు వారు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

మునగాల, జనవరి 27 ప్రభాతవార్త

పేదల స్వాధీనం ఉండి గుడిసెలు వేసుకున్న భూములపైన ప్రభుత్వం పట్టా హక్కులు కల్పించి వెంటనే ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పేదల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసైన్‌మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వ భూముల పేదల స్వాధీనంలో ఉంటే ప్రభుత్వం వెంటనే పట్టా హక్కులు కల్పించాలని చట్టంలో ఉందని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు భూ స్వాములు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అక్రమంగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలో వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమపంగు జానయ్య, ఆరె రామ కృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న, వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా ఈఎస్ఐ డిపార్ట్‌మెంట్ నూతన అద్యక్ష కార్యదర్శుల నియామకం

నల్లగొండ అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ ఈఎస్ఐ డిపార్ట్‌మెంట్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని టిఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా మహ్మద్ సాజిద్ హైదర్, కార్యదర్శిగా మర్రి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా సిహెచ్ బాలనర్సింహ్మా, కార్యవర్గ సభ్యులుగా డి. విష్ణువర్ధన్,యం. చిన్నమల్లయ్య, జి. యాదగిరిలను టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రవణ్‌కుమార్ సమక్షంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి మేడి జయరావు, టిఎన్‌జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.మురళీలు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఎస్పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, జనవరి 27,(ప్రభాతవార్త



చెకుముఖి సైన్స్ సంబురాలు-2023 ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ పరీక్షలలో ఎస్పిఆర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈసందర్భంగా 8వతరగతి చెందిన యస్.లినితచంద్ర, 9 తరగతి జి.ఖ్యాతి, 10 వ తరగతి, యస్.మణిసాయి మండల ఫస్ట్, జిల్లా స్థాయి పరీక్షకు అర్హత సాధించారని, ఈ జిల్లా స్థాయి పరీక్ష ఫిబ్రవరి 3 న జరుగు తుందని పాఠశాల కరస్పాడెంట్ బి.కన్నయ్యగౌడ్ వెల్లడించారు. వీరిని పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, పాఠశాల విజినరీ శ్రీపతి రెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి పరిశీలన

కట్టంగూర్,జనవరి 27,(ప్రభాతవార్త



మండలకేంద్రంలోని వైకుంఠవాటికకు వెళ్లే దారిలో సిసి రోడ్డును నిర్మించేందుకు శనివారం పలువురు తాజా,మాజీ ప్రజాప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో కట్టంగూర్‌లోని వైకుంఠదామానికి వెళ్లే దారిలో సిసి రోడ్డును నిర్మించనున్నట్లు వెల్లడించారు. పరిశీలించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్,మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, గుండు శేఖర్‌గౌడ్, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, మద్దెల గణేష్ తదితరులు ఉన్నారు.

## కూరెళ్ళకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ గౌరవ సలహాదారులు సహజ కవి అభినవపోతనగా సాహిత్య రంగంలో పేరుపొందిన డా॥కూరెళ్ళ విఠలాచార్య సాహిత్య రంగంలో, గ్రంథాలయోద్యమంలో చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షణీయమని ఆలయ వ్యవస్థాపకులు పెండోట సోము అన్నారు.అవార్డు ప్రకటించిన విషయం తెలిసిన తరువాత కూరెళ్ళను ఆయన నివాసంలో కలిసి శాలువాలు మరియు పుష్పగుచ్ఛాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తెలంగాణ సాహిత్య లోకానికి గర్వించదగినదిగా భావిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్యను అభినందించిన వారిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు కూరెళ్ళ నర్మద, పంచాంగ రచయిత బేతోజు సత్యనారాయణ, సిద్ధాంతి నాగార్జున, సత్యనారాయణ, కోట శ్రీనివాస్, శశిధర్ తదితరులు ఉన్నారు.

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన తేజ

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త



మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకన్న అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు భువనగిరి పార్లమెంటు నియోజక వర్గ నాయకులు చల్లా తేజ.శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ కుసల్ రెడ్డి, ముద్దం నర్సింహ్మ, మేక శేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు

రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్సార్ వెంకటేశ్వర్లు

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త



బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ చేసిన ఉద్యమాలు నేటి తరానికి ఆదర్శనీయమని రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీ రామోజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో శనివారం కెవిపిఎస్ జిల్లా నూతన క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.ఇప్పటికే కుల వివక్షత, అంటరానితం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, కమిషన్ల కోసం కెవిపిఎస్ అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించిందని అన్నారు.నేటికీ దళితుల మీద జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను తిప్పి కొట్టడానికి అనేక ఉద్యమాలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, నన్నేసాబ్, యాదగిరి రెడ్డి, దండు నాగరాజు, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## లింగంగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కవిత

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త



తెలంగాణ జాగృతి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ , నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగం గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నేస్తం సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ల దినోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త

థామస్ అల్వా ఎడిసన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఎలక్ట్రీషియన్ దినోత్సవం సందర్భంగా మండల ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యునియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు మర్రి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పర్నె శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి ఎడిసన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల ఎలక్ట్రీషియన్ సంఘం ఉపాధ్యక్షుడు కనకరావు, బత్తిని రవి, ప్ర.కార్యదర్శి ఉడుగు చిరంజీవి, ఆర్గనైజర్స్ నడిమెట్ల చంద్రశేఖర్ రెడ్డి, పోగుల వీరబాబు, సీనియర్ ఎలక్ట్రీషియన్ నడింపల్లి రమేష్, సిగ చందు, యామగోని వీరకుమార్, మేడి శ్రీను, ఈసం సంపత్, శేఖర్ రెడ్డి, మహేశ్, బెల్లం శివ, నడిగోడు శంకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయునికి ఘనమైన అభిషేకములు

నార్కట్‌పల్లి, జనవరి 27 (ప్రభాతవార్త

అభయవరదుడై అందరికీ విజయాలను కలుగజేస్తున్న ఉత్తటూరు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో శనివారం స్వామి వారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత సింధూర అభిషేకములు, అష్టోత్తర శతనామావళి పూజార్చనలు, తీర్థ ప్రసాద వినియోగములు చేపట్టారు. కార్యక్రమానికి గట్టోజు విక్రమ శర్మ, యంపల్ల ఎట్టయ్య, నర్సింహ్మ, పవిత్ర, సైదులు, విక్రమ్ కుమార్, భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన మేరీ మదర్ పాఠశాల ఆణిముత్యాలు

తుంగతుర్తి, జనవరి 27 (ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎడ్ల గోపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు, ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం ప్రైవేట్ పాఠశాలల్లో మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మండల స్థాయిలో ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.వీరికి ఎంపిపి గుండగాని కవితా రాములు గౌడ్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, గురువయ్య, వెంకట్ రెడ్డి, భాస్కర్, మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రణాళికలు

తుంగతుర్తి, జనవరి 27 (ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామపంచాయితీల అభివద్ధికి దోహదపడే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు తుంగతుర్తి ఎంపిపి గుండగాని కవిత రాములు అన్నారు.శనివారం తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారి అధ్యక్షతన బిపిడిపి-2024-25 బ్లాక్ డెవలప్మెంట్ ప్రణాళిక అమలు కొరకు సమావేశం నిర్వహించారు.ప్రభుత్వంలో అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక అమలు చేయబడుతుందని ఎంపిడిఓ భీమ్ సింగ్ తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం

**హామీలు అమలు చేతలేకనే ఎదురు దాడులు**
**రుణమాఫీ రైతు బంధు డిమాండ్లు ప్రజల నుండి వచ్చినవే**
**వాటిని అమలు జరపమన్నందుకే చెప్పులతో దాడులంటూ బెదిరింపులు**
**అసెంబ్లీ సాక్షిగా న్యాయ విచారణకు డిమాండ్ చేసింది మేమే**
**కృష్ణ జలాల అక్రమ తరలింపును నిలువరించలేని దద్దమ్మలు**
**త్వరలోనే నల్లగొండకు కెసిఆర్**
**నల్లగొండ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి**



**నల్లగొండ అర్బన్, జనవరి 27,ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ దుదుంబి మ్రోగించనున్నదని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జరిగిన పొరపాటును సరిదిద్దుకునేందుకు తెలంగాణ సమాజం సన్నద్ధం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం నుండి శాసనసభ నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలన్న పార్టీ నిర్ణయం మేరకు శనివారం పట్టణంలోని లక్ష్మిగార్డెన్స్‌లో నల్లగొండ శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఆత్మీయ సమావేశం నల్లగొండ మాజీ శాసన సభ్యుడు కంచర్ల భూపాల్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ హామీలు అమలు చెయ్యలేకనే చెప్పులతో దాడులు అంటూ అధికార పార్టీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ, రైతుబంధు డిమాండ్లు ప్రజల నుంచి వచ్చినవేనన్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా వారి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అమలు చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీ ఏమైందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆ మాటకు వస్తే అసలు తెలంగాణ సమాజానికి పోరాటాలు నేర్పిందే నల్లగొండ జిల్లా అని అటువంటి జిల్లా నుండే ప్రభుత్వ హామీల అమలుకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా బిజెపితో కుమ్మక్కు అయిన అధికార కాంగ్రెస్ పక్షం మున్సిపల్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానాలకు శ్రీకారం చుట్టారని ఆయన ఆరోపించారు. అటువంటి అక్రమ పొత్తులను ఎండగట్టిన సూర్యాపేట పాలకవర్గం కాంగ్రెస్, బిజెపి అక్రమ సంబందాన్ని అడ్డుకుందన్నారు. మళ్ళీ గులాబీ విజయకేతనం సూర్యాపేట నుండే మొదలైందని కాంగ్రెస్ బిజెపిలు కలిసి చేసుకున్న ఒప్పందం బెడిసికొట్టిందని ఆయన విరుచుకుపడ్డారు. జాతీయ స్థాయిలో కత్తులు ప్రాంతీల స్థాయిలో పొత్తులు పెట్టుకున్న కాంగ్రెస్ బిజెపిలు అసెంబ్లీ ఎన్నికల్లో లోపాయకారి ఒప్పందాలు మున్సిపల్ అవిశ్వాస తీర్మానాల విషయంలో బాహటంగానే బయటపడ్డాయన్నారు. వారం పదిరోజుల్లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల్లోకి రానున్నారని ఆయన వెల్లడించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకుగాను కెసిఆర్ త్వరలో నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి వెల్లడించారు. సమావేశంలో జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి, బొర్రా సుధాకర్, తండు సైదులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడిసైదిరెడ్డి, కరీం పాషా, పంకజ్ యాదవ్‌లతోపాటు తిప్పర్తి, కనగల్ నల్లగొండ మండలాలు, నల్లగొండపట్టణ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భోనగిరి దేవేందర్‌తో పాటుగా మహిళా నాయకురాళ్లు శరణ్యరెడ్డి, యాటా జయప్రదరెడ్డి, పద్మ, స్వరూప, వనపర్తి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



**కోదాడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త**

కోదాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశా వ్యస తీర్మానంపై శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డివో సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించబడింది. ఈ ఓటింగ్‌లో 29 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు. దీంతో చైర మ్న్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్‌లపై అవిశా వ్యసం నెగ్గినట్లుగా ఆర్‌డివో ప్రకటించారు. కోదాడ మున్సిపాలిటీలో 35 మంది కౌన్సిలర్లు ఉండగా ఒకరు మృతి చెందడం, ఒకరు గైర్హాజరు కావడంతో శనివారం సమావేశానికి 33 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. వీరిలో 29 మంది అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తడంతో చైర్మన్‌పై అవిశా వ్యసం నెగ్గినట్లుగా ప్రకటించారు. తదుపరి ఏర్పడే కార్యవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన సామినేని ప్రమీలను చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావును వైస్ చైర్మన్‌గా ఎను న్కోనున్నట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు తెలిపారు.

## మద్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

**అనంతగిరి, జనవరి 27 ప్రభాతవార్త**


మద్యాహ్న భోజనం వికటించి 10 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మద్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. భాద్యత గల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షణ లోపం, ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, పాఠశాలకు రాకుండా హాజరు రిజిస్టర్‌తో సంతకాలు పెట్టుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ దారుణం జరిగిందని తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థులను స్థానికులు చికిత్స నిమిత్త వైద్యశాలకు తరలించారు.

# అభివృద్ధి, ఆత్మగౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** అభివృది, ఆత్మగౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని క్యాంపు నుండి వచ్చిన కౌన్సిలర్లు శనివారం పట్టణంలోని బాలాజి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కౌన్సిలర్ల 17 రోజుల శ్రమను వృధా చేశారని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై వారు మండిపడ్డారు. గండూరి పావని కృపాకర్ అవిశా వ్యస తీర్మానానికి హాజరు కాకపోవడం సరైంది కాదన్నారు. అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకుందామని ఆత్మవిశ్వాసంతో ఉంటే దెబ్బతీశారన్నారు. ఇక నుండి మున్సిపాలిటీలో అవినీతి జరిగితే అడ్డుకుంటామన్నారు. ఒక వ్యక్తి కారణంగా 31 మంది కౌన్సిలర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నైతికంగా గెలిచినా రానున్న పది నెలల పాటు మున్సిపాలిటీలో ఎక్కడ అవినీతి, అక్రమాలు జరిగినా అడ్డుకుంటామని కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల, బచ్చలకూరి శ్రీనివాస్, గంగాభవాని, అనంతుల యాదగిరి, జ్యోతి కరుణాకర్, జహీర్, కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలైందర్, షఫీఉల్లా, ఎలిమినేటి అభినయ్, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి స ంబరాలు చేసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉర్సు ఉత్సవాలు



**పాలకవీడు, జనవరి 27 ప్రభాతవార్త :** హిందూ ముస్లింలు ఐక్యంగా జరుపుకునే జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలు మూడవ రోజైన శనివారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజున వక్ఫ్‌బోర్డు అధికారులు, ముజావర్ సయ్యద్ అలీబాబా, సయ్యద్ షహీన్‌ల ఆధ్వర్యంలో ముగిశాయి. చివరి రోజున దీపారాధన కావడంతో వివిధ ప్రాంతాల నుండి 10 వేల మందికి పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. బాబా సమాధులను ప్రత్యేకంగా అలంకరించి ముజావర్ కుటుంబ సభ్యులు దీపాలు వెలిగించడంతో ఉర్సు ఉత్సవాలు ముగించినట్లయింది. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో ఉర్సు ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చివరి రోజున ఎసిబి డిఎస్పీ ఫయాజుద్దీన్ వక్ ఫ్బోర్డు డైరెక్టర్ జబ్బార్‌లు దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులు లక్ష మందికి పైగా భక్తులు హాజరవడంతో దర్గా పరిసరాలన్ని చెత్తా చెదారంతో నిండిపోయాయి. పారిశుద్య కార్మికులు దర్గా పరిసరాలను పరిశుభ్రం చేయడంలో నిమగ్నమయ్యారు.

# నేటి బాలలే రేపటి పౌరులు : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త :** నేటి బాలలలే రేపటి పౌరులని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని టిఎస్.మోడల్ స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్స వ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తాను ఎంపీగా ఉన్న 2013లో భువనగిరి పార్లమెంట్ పరిధిలో 23 టిఎస్.మోడల్ స్కూల్‌ను మంజూరు చేసి ప్రారంభించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నానని, పాఠశాలలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు చూపిన మార్గదర్శకంలో అంకిత భావంతో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభను కనపర్చి ఉన్నతాధికారులుగా ఎదగాలని, ఈ పాఠశాలలో బాలుర కంటే బాలికలే అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండటం తనకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ప్రవర్తన కూడా అంతే ముఖ్యమన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ, పాఠశాలకు వచ్చేందుకు ఉన్న లక్కారం స్టేజి నుంచి చిన్నకొండూరు రోడ్డు వరకు గల లింకు రోడ్డు, ఆట స్థలం, తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా తిలకించిన ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ దీప అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఆర్డిఓ జగన్నాథరావు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎంఇఓ శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, కాంశెట్టి శైలజ భాస్కర్‌గూప్త, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్లకు నేడు లిఖిత పరీక్ష

నాగార్జునసాగర్, జనవరి 27, (ప్రభాతవార్త):



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో నేడు ఎన్‌సిసి క్యాడెట్‌లకు లిఖిత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు. ఎన్‌సిసిబిఐ అధికారులు సంతోష్‌రావు ఆధ్వర్యంలో శనివారం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. లిఖిత పరీక్షలో చూపిన ప్రతిభను ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన క్యాడెట్లకు ఏ సర్టిఫికేట్ ప్రధానం చేయబడుతుందని ఎన్‌సిసి అధికారులు తెలిపారు. ఈ లిఖిత పరీక్షలకు స్థానిక బిసి గురుకుల పాఠశాల, డిఏవి పాఠశాల, నవోదయ పాఠశాలకు చెందిన ఎన్‌సిసి క్యాండెట్లు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్, సంతోష్‌రావు, సిటివోలు వెంకటేశం, మహేష్, అమరలింగాచారి పాల్గొన్నారు.

## మనుషుల అక్రమ రవాణా నివారించడం అందరి బాధ్యత

...ఎంపిటిసి

చండూరుగట్టుప్పల,27 జనవరి,(ప్రభాతవార్త):



మనుషుల అక్రమ రవాణా నివారించడం అందరి బాధ్యత అని ఎంపిటిసి జి .సత్తయ్య అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ హైద్రాబాద్ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా అవగాహన కార్యక్రమం శనివారం తెరాటిపల్లిలోని ప్రైమరీ స్కూల్‌లో , గట్టుప్పల్ గ్రామంలోని రైతువేదిక జెడ్‌పిహెచ్‌ఎస్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెరాట్‌పల్లి పాఠశాల హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, గట్టుప్పల్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు జి.యాదయ్య ఎంపిటిసిలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతి పెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎతోమంది అమ్మాయిలు , మహిళలకు దీనికి గురవుతున్నారన్నారు.ప్రతి ఒక్కరూ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా సినిమా, ఉద్యోగ అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని ఆఅన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్నవారికి అవగాహన కల్పించి రక్షించాలన్నారు.ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ కోఆర్డినేటర్ శ్రావ్య మాట్లాడుతూ అక్రమ రవాణా , లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా సంస్థ గత 28 సంవత్స రాలుగా డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యాశాఖ, న్యాయ శాఖల సమన్వయంతో ఇప్పటివరకు 28200మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించామన్నారు. అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని , కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరూ అప్రమత్తంగా ఉంటారని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులనుండి కాల్స్ మెసేజ్ వస్తే జాగ్రత్తగా ఉండాలని, టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేయాలని తెలిపారు.గ్రామ పరిధిలో అవగాహన కల్పించి జాగ్రత్తగా ఉండాలన్నారు.పేద మధ్యతరగతివారు గురిఅవుతున్నారని అన్నారు. అక్రమ రవాణాపై పలు విశాలను కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ శివ,సూపర్వైజర్ శివేష, , అంగన్వాడీ టీచర్లు రమ, జయలక్ష్మి, సుజన , అంజిబాయి, జ్యోతి, పెద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐపై అసత్య ఆరోపణలు సరికావు

-ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే ఏఎస్ఐ చంద్రారెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి శనివార ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం చేస్తున్న వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అనేక కారణాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కంప్లైంట్లపై న్యాయం తమ వైపు లేకున్నా న్యాయం చేయలేదని వారికి అనుకూలంగా వ్యవహరించలేదని నిజాయితీగల పోలీస్ అధికారిపై ఆరోపణలు చేయాడం సరికాదన్నారు. ప్రజలకు సేవలందిస్తూ, నిజాయితీగా నిక్కచ్చిగా వ్యవహరించే పోలీస్ అధికారిపై ఆరోపణలు చేయడం మానుకొని తమ తీరు మార్చుకోవాలని కోరారు. స్టేషన్‌లో ఎస్ఐ విధులలో లేకున్నా మండలంలో శాంతి భద్రతలను కాపాడుకుంటూ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా నిశ్వార్థంతో ఫ్రెండ్లీ పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం చేస్తూ విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

చండూరు,27 జనవరి,(ప్రభాతవార్త):




చండూరులోని స్థానిక గీతా విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు అద్భుతంగా పాఠాలు బోధించడం ఉపాధ్యాయులను ఆశ్చర్యపరిచింది. నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తిని నిజం చేసేలా విద్యార్థులకు గొప్పవైన అనుభవ పాఠాలను ఒక్క రోజు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించారు.అదేవిదంగా వివిద శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కారింగు రామ్‌శశి, నల్లగంటి గణేష్ గణేష్, ఉప ముఖ్యమంత్రిగా సాత్వికకుమార్, ఎమ్మెల్యేలుగా ఎం.మల్లిఖార్జున్, సిహెచ్ గౌతం, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా వైష్ణవి, డిఈవోగా పి.శ్రావణి, కలెక్టర్‌గా ఎస్ పూజ, జాయింట్ కలెక్టర్‌గా బి.పూజిత, సిఐగా ఈడుకోజు రాఘవేంద్రచారి, ఎస్ఐగా కల్లెట్ల యశ్వంత్, అధికారులు , అనధి కారులుగా వివిద శాఖలకు సంబంధించిన విధులను నిర్వహించారు. అదేవిదంగా పాఠశాల ప్రిన్సిపాల్‌గా పి.ప్రసన్న, కరస్పాండెంట్‌గా కె.మనస్విత, డైరెక్టర్ ఆఫ్ గీతా విద్యాలయం పి.సంగీత వారివారి విధులను నిర్వర్తించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలోజు నరసింహాచారి మాట్లాడారు.నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి దేశ ,రాష్ట్ర భవిష్యత్తుసమాజ శ్రేయస్సు యువత మీద ఆధారపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, చిన్నారి విద్యార్థులు, పాల్గొన్నారు.

## గాంధీజిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

...మంత్రముగ్ధుల్ని చేసిన స్వపరిపాలన

నాంపల్లి,27 జనవరి,(ప్రభాతవార్త):



నాంపల్లి మండలంలోని స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యా యులుగా, వివిద శాఖల అధి కారులుగా, ప్రజా ప్రతినిధులుగా బాధ్యత లను అద్వితీయంగా నిర్వ ర్తించారు. ముఖ్యంగా నాంపల్లి పట్టణంలో కాన్వాయిలో ముఖ్య మంత్రిగా వ్యవహరించిన విద్యార్థి మణికంఠ పర్యటించి తెలగుతల్లి, అంబేద్కర విగ్రహాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నాంపల్లిలో ప్రవేశించిన విదంగా ర్యాలీగా వెళ్లడంతో పట్టణంలో ప్రజలంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు.నాంపల్లి చౌరస్తా నందు సిఎంలా వ్యవహరిస్తూ ప్రసంగించడం, వివిద అభివృద్ధి పనులు చేయిస్తానని హామీలు ఇవ్వడం , అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తదిర విషయాలపై ప్రసంగించిన తీరు పలువురిని ఆకట్టుకుంది.స్థానికులు సైతం అదేవిదంగా సిఎంతో మాట్లాడినట్లుగా వ్యవహరించి పలు సమస్యలు వివరించారు. హామీలు అమలు చేయాలని కోరారు. అనంతరం యాజమాన్యంతో పాటు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎంగా బి.అజయ్, విద్యాశాఖ మంత్రిగా ఎ.అక్షిత, కలెక్టర్‌గా ఇందు, డీఈవో గా వి.నవ్య, సిఐగా స్వామి, ఎస్‌గా శివ, కరస్పాండెంట్‌గా ఎన్.మనోజ్, ప్రిన్సిపాల్‌గా ఎన్ భరత్‌లు వ్యవహరించారు. అనం తరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు మాట్లా డుతూ తమ అనుభవాలను,లక్ష్యాలను వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న , ప్రిన్సిపాల్ బంధనాదం, సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నృత్యాలు

కట్టంగూర్,జనవరి 27,(ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు జాతీయ గీతాలపై వేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకుంది. ఈసందర్భంగా మండల తహశీల్దార్ దొంకెన స్వప్న ఆధ్వర్యంలో భరతమాత వేషధారణి,ఇతర చిన్నారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆ చిన్నారులను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, మండల తహశీల్దార్ దొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్న, డిప్యూటీ తహశీల్దార్ సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఒ కడియం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన దైద

కట్టంగూర్,జనవరి 27,(ప్రభాతవార్త



మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బందారు యాదయ్య అనారోగ్యానికి గురికావడంతో శనివారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈసందర్భంగా యాదయ్య ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కనుకుల వెంకటరెడ్డి, బందారు ఆనంద్, కనుకుల ధర్మారెడ్డి, బందారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ భీమా కార్యకర్తలకు భరోసా: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

<u>*మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త*</u>

దేశంలోనే అజేయశక్తిగా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు బలమని, కార్యకర్తలకు భీమా భరోసా కల్పిస్తుందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గంగుల స్వప్న ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా అమె కుటుంబానికి శనివారం రూ.2లక్షల చెక్కును భాస్కర్‌రావు,మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అంగోతు లలితహతిరాంనాయక్, సర్పంచులు భాణావత్ లలితాసక్రునాయక్,



చౌగాని బిక్షంగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఫయాజ్, చెన్ను రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రకాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకిలో టాలెంట్‌టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

<u>*మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త*</u>

జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మిర్యాలగూడ మండలస్థాయి చెకుముకి టాలెంట్‌టెస్ట్ నిర్వహించగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంగ్లీష్‌మీడియం విభాగంలో జడ్‌పిహెచ్ఎస్ బకాల్‌వాడి విద్యార్థి ప్రథమస్థాయిలో నిలవగా, ప్రైవేట్ పాఠశాల ఇంగ్లీష్‌మీడియం విభాగంలో అధిత్యస్కూల్ ప్రథమస్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాల తెలుగుమీడియం విభాగంలో జడ్‌పిహెచ్ఎస్ బకాల్‌వాడీ ప్రథమస్థానంలో నిలిచింది.అనంతరం టాలెంట్ టెస్‌ప్రశ్నపత్రాన్ని ఎంఇఓ బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డిలు




అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సోషల్‌మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాసచారి, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి రాంపాటి అమరయ్య, టిఎస్‌యుటిఎఫ్ పట్టణ ప్రధానకార్యదర్శి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# గంగాధర్ అశయ సాధన కొరకు కృషి చేయాలి

## పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి

<u>*మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త*</u>

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ సైనికులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరునగరు గంగాధర్ అశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. గంగాధర్ 4వ వర్థంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక రాజీవ్‌భవనంలో నిర్వహించిన వర్థంతి సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుతో కలిసి అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



అయన మాట్లాడుతూ క్రమ శిక్షణ గల పార్టీ కాం ర్యకర్తగా, ట్రేడ్ య యూనియన్ లీడర్‌గా, కాం గ్రెస్ పార్టీ ప టిష్టతతో పాటు, s ార్మిక సమస్యల పరి ష్కారం కొ రకు నిరం తరం పోరాడార న్నారు. అయన స్ఫూర్తితో



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనాయత్‌ఖాన్, పైడిమర్రి నర్సింహ్మారావు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటి అధ్యక్షులు పొదిల వెంకన్నయాదవ్, ఎంపిటిసి ఇజ్రాయిల్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి,నాయకులు చలపతిరావు, మెరుగు శ్రీనివాస్, ఇమ్రాన్, అవుల బక్కారెడ్డి, రవి, నారాయణ, చాంద్‌పాషా, బాలేమియా, వెంకటేశ్వర్లు, కోట శ్రీనివాస్‌రావు, పోలగాని వెంకటేష్, సురేష్, చేరుకూరి కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ముఠా దొంగ అరెస్ట్

## ఎస్ఐ నర్సింహులుగౌడ్

<u>*మిర్యాలగూడ క్రైం, జనవరి 27 ప్రభాతవార్త*</u>

అగి ఉన్న కార్లలో విలువైన వస్తువులను దొంగిలించే అంతరాష్ట్ర ముఠా సభ్యుడు శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..2023 నవంబర్ 13న మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ అఫీస్‌లో రిజిస్ట్రేషన్ ముగించుకొని డబ్బు సంచితో కారులో వెళ్తున్న వారిని నెల్లూరు జిల్లా కప్పరాలతిప్పకి చెందిన తుపాకుల హనూక్‌కుమార్ అనే దొంగ ద్విచక్రవాహనంపై అనుసరించాడు. కారును దామరచర్లలోని హోటల్ ముందు ఉంచగా అద్దం పగలగొట్టి అందులో ఉన్న నగదు బ్యాగును హనుక్‌కుమార్ దొంగించుకొని వెళ్లాడు. బాధితులు బ్యాగులో 4లక్షల 74వేల నగదు దొంగిలించినట్లు దామరచర్ల



పోలీస్‌స్టేషన్‌లోన ఫిర్యాదు చేశారు. కాగా శనివారం మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా హనుక్‌కుమార్ పారిపోయే ప్రయత్నం చేశాడు. విచారణలో దొంగగా తేలడంతో రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# ముగిసిన మెహబూబా సుభాని ఉర్సు ఉత్సవాలు

<u>*పెన్‌పహాడ్,27 జనవరి,ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు శనివారంతో ముగిశాయి.ఈ సందర్భంగా మూడవరోజు కూడా భక్తుల రాకతో దర్గావద్ద సందడి నెలకొన్నది.దీపారాధన, ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమీపంలోని నాగదేవత వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొపగాని చిన్న వెంకటేశం, లక్ష్మమ్మ, గోపగాని హుస్సేన్, గోపగాని గురవయ్య, గోపగాని సైదులు, గోపగాని లక్ష్మినారాయణ, గోపగాని సందీప్, ముజావారి షేక్ సైదా ,భక్తులు ,పాల్గొన్నారు.






# బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

<u>*రాజాపేట ప్రభాతవార్త:*</u>



రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మాధవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయునిలు బి.మంజుల, ఏ.మాధవిలత, పి.శిరోమణి, ఎస్.నాగమణి, ఆర్.పద్మ, కె.వరలక్ష్మిలు న్యాయం నిర్ణేతలుగా వ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా పదవ తరగతి విద్యార్థినులు ప్రధానోపాధ్యాయులుగా డి.సరిత, కలెక్టర్‌గా బి.అక్షిత, డీఈఓగా సిహెచ్.అనూష, ఎంఈఓగా కే.చైతన్య, ఎండిఓగా కే.ప్రియాంక, ఎంపీటీసీగా జి.హిందూ, సర్పంచ్ కే.అంజలి పాత్రలు పోషించారు. ప్రధానోపాధ్యాయులందరూ పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతి ప్రధానం చేశారు.

# విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ద్వారా పరీక్ష ప్యాడ్ల పంపిణీ

<u>*రాజాపేట ప్రభాతవార్త:*</u>



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చల్లూరు గ్రామంలో ఆలేరు శాసనసభకు నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్య తన బీర్ల ఫౌండేషన్ ద్వారా చల్లూరు గ్రామ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు, పెన్సిల్లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచ వీర రెడ్డి, ఎంపీటీసీ కాయత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బొంత సుధాకర్, బీఆర్ఎస్ మండల నాయకులు శ్యామల జానకి రాములు, నంగునూరి మణి గౌడ్, కొండపాక మధు, సాగ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాంకి ఎమ్మెల్సీ నియామకం పట్ల హర్షం

<u>*మిర్యాలగూడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త*</u>



మలి దశ తెలంగాణ ఉద్యమ రథసారధి తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్(జెఎసి) కమిటి చైర్మన్‌గా వ్యవహరించిన అచార్య కోదండరామ్‌ని ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల మిర్యాలగూడ జెఎసి నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. అమరవీరులస్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మారం శ్రీనివాస్, దశరథనాయక్, మాడ్గుల శ్రీనివాస్, రవిరాల అంజయ్య, అరుణ, జయరాజు, పరమేష్, సీతారాములు, మారయ్య, వెంకట్, నారాయణరెడ్డి, డేగ విటి, మనోజ్, అస్లాం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంది

**త్రిపురారం,27 జనవరి,ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘం( టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర కమిటి బాధ్యులు బుక్కా శ్రీనివాస చారి అన్నారు. శనివారం నిర్వహించిన సంఘం మండల సర్వసభ్య సమావేశంలో సంఘం మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా సామ సైదులు, ప్రధాన కార్యదర్శిగా శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా కుంచం కమలమ్మ, ఏనుగు దశరథ, కోశాధికారిగా జొన్నలగడ్డ సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలతోపాటు వారి న్యాయమైన హక్కుల సాధనకొరకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా బాధ్యులు నాగమణి, విజయలక్ష్మి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, హనుమాన నాయక్ తదితరులు ఉన్నారు.

బంజారా ఉద్యోగుల సంఘం కార్యలెండర్, డైరీ ఆవిష్కరణ:

బంజారా ఉద్యోగుల సంఘం 2024 కాలమాని, డైరీలను శనివారం




జడ్పీటిసి ధరావత్ భారతి సంఘం రాష్ట్ర కన్వీనర మాలోతు దశరథ నాయక్‌తో కలిసి ఆమె స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారాల చరిత్ర సంస్కృతి ,సంప్రదాయాలను తెలియజేయడం అభినందనీయం అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సంఘం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, మక్లా నాయక్, బాలు నాయక్, మోతీలాల్, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**నాగారం ప్రభాతవార్త:**


ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచచాయతీ భవనాన్ని ప్రారంబించి, అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు అధికారం దక్కాలన్నా, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజల ముందుకు ప్రజా పాలన వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తనను 51వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, తాను నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. గత పాలకులు ఈ ప్రాంతంలో ఇసుక దోపిడి చేశారని, తాను ఏటి ఇసుకను పరిరక్షించి, నీటి వనరులను కాపాడుతానన్నారు. మాచిరెడ్డిపల్లి గ్రామంలో 3 కిలోమీటర్లు మేర తాళ్లబాటకు, నాగారం డొంకబాటకు సీసీ రోడ్డు నిర్మాణం, చేయిస్తానని హామీ ఇచ్చారు. వర్ధమానుకో నుంచి మాచిరెడ్డిపల్లి మీదుగా ఈటూరుకు డబుల్ రోడ్డు, బస్సు సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం రూ.5లక్షల ఎంపీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ



జి.శోభారాణి, సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ చింతారెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్డే మహేష్, పీఆర్ ఏఈఈ రవికుమార్, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, మాజీ సర్పంచ్ శీల స్వరూప కృష్ణ మూర్తి, ఎల్మకంటి సోమన్న, యారాల ఇంద్రాసేనారెడ్డి, కాశీ వెంకటేశ్వర్లు, నాతి వీరమల్లు, వడ్డే ఎల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లఉ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపిన కవి రెబ్బ మల్లికార్జున్

**వలిగొండ ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. విఠలాచార్యలకు పద్మశ్రీ అవార్డు రావడం మన ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. డాక్టర్ కూరెళ్ళ రాసిన విఠలేశ్వర శతకంపై పరిశోధన చేసి మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఫిల్ పట్టాను పొందడం, కూరెళ్లవారి యొక్క జీవితచరిత్రను నేను రాయడం, ఆచార్య కూరెళ్ల ఇంటర్వ్యూలకు నేను సంపాదకత్వం వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

# సాక్షర భారత్ కోఆర్డినేటర్‌లను విధుల్లోకి తీసుకోవాలి

**వలిగొండ ప్రభాతవార్త:**



సాక్షఱ భారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్‌లను విధుల్లోకి తీసుకోవాలని, ప్రత్యాన్నమయం కల్పించాలని కోరుతూ శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కోమిరె బాలెశ్వర్, బుగ్గ బీరప్ప, నీలం నరేందర్, పొలెపల్లి బాలనరసింహ, రోయ్యల రజిత, సునిత, ధనలక్ష్మి, మాధవి, సుజాత, చైతన్య, ప్రతిభ, స్వరూప, స్వప్న, ప్రేమలత పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

**పెన్‌పహాడ్,27 జనవరి,ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎల్లప్పకుంట తండ ఎంపిపిఎస్ విద్యార్థులకు సుమారు 3 వేల రూపాయల విలువగల బహుమతులను న్యూ బంజారా హిల్స్ సర్పంచ్ ధరావత్ భిక్షం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద్యాల వినోద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్యద్వారానే అది సాధ్యపడుతుందన్నారు. ఎల్లప్పకుంట తండ విద్యార్థులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామి ఇచ్చారు. అనంతరం రామనుజన్ గణిత ఒలంపియాడ్‌కు ఎంపికైన గుగులోతు శశ్వంత్, బానోతు హనుమంతులను శాలువా, మెమొంటోలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వాటర్‌బాటిల్స్, స్టీల్‌బాక్సులు, డ్రాం ఇంగ్ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గుగులోతు రవి, వార్డు మెంబర్స్ నీలా రాములు, శారద, సైదా, గుగులోతు వెంకన్న, సకురాం,అంగన్వాడీ సిబ్బంది జానిబాయి, బుజ్జి ,సాగు, సుధాకర్, శంకర్,తదితరలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతి

**నూతనకల్,27 జనవరి,ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇరుగు హుస్సేన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రఎడ్డి అన్నారు. శనివారం హుస్సేన్ మృతి చెందగా, వారి మృతదేహానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి , ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడినడ, ఎంపిటిసి2 పన్నాల రమా మల్లారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడినడ, కళ్లెం కృష్ణారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, బండపల్లి సాగర్, చురకంటి చంద్రారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, బండపల్లి యాదగిరి, మాదిరెడ్డి మోహన్‌రెడ్డి, ఇరుగు యాకస్వామి, నకిరేకంటి రవి, మధు , సామ ఉపేందర్‌రెడ్డి, నెల్లుట్ల మహేష్, ఎండ్లపల్లి వెంకన్న, మద్దెల సురేందర్,గుండాల దేవలింగం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ,తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సామేలు ఆర్థిక సాయం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కన్నబోయిన లింగయ్య, కప్పల చామంతి ఇటీవల మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్‌లోని 6 నుండి 10వ తరగతుల వరకు దరఖాస్తు స్వీకరణకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. 22.02.2024 వరకు ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.150లు, ఓసీ విద్యార్థులకు రూ.200 ఫీజు చెల్లించాలని, 6వ తరగతిలో 100 సీట్లు 7నుండి 10 వరకు ఖాళీలల భర్తి చేయడం జరుగుతుంది. విద్యార్థులు ఆధార్ కాపీ, పాస్ ఫోటోలు, ఆనైలైన్ ప్రింట్ కాఫీలను పాఠశాలలో అందించాలని ప్రిన్సిపాల్ గోరంట్ల రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రాబోవు పార్లమెంటు ఎన్నికలకు సంసిద్ధం కావాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రాబోవు పార్లమెంటు ఎన్నికలకు సంసిద్ధం కావాలని భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ యోజన అవగాహన, నరసన్న భీమా కుటుంబానికి ధీమా, వికసిత్ భారత్ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ముద్ర లోన్స్, స్టాండ్ ఆఫ్ లోన్స్, లైవ్ స్టార్ మిషన్, మేకలు, గొర్రెలు, యువత కోసం బీజేనెస్ లోన్స్ వంటి పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి యొక్క ఓటర్‌కు తెలియజేయాలని అనానరు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్,



మండల ప్రధాన కార్యదర్శిలు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, డొంకెన రాజు గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ బానోతు నరేందర్ నాయక్, సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య, శత్రు నాయక్, జక్కుల వెంకటేశం, బినారం కనకయ్య, బినారం నరసింహులు, ధ్యానబోయిన వెంకటేష్, బత్తుల అనిల్, మేకల పాండు యాదవ్, కానుగంటి భాస్కర్ యాదవ్, గోనె కృష్ణ, చాంద్ పాషా, కందుకూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రాముడు ఢిల్లీ పీఠంపై మోడీ ఉంటేనే దేశ ప్రజలకు క్షేమం

## -మూడోసారి కేంద్రంలో బీజేపీ గెలుపుకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్యలో రాముడు ఢిల్లీ పీఠంపై మోడీ ఉన్నప్పుడే దేశ ప్రజల సుఖ సంతోషాలతో క్షేమంగా ఉంటారని, అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. రాజాపేట మండలం భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం శనివారం జరుగగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, విశ్వకర్మ యోజన కన్వీనర్ నర్సయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ విశ్వకర్మ యోజన, సర్సన్న బీమా, మొదలగు పథకాలను వివరిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు పోవాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, ఆలేరు నియోజకవర్గం కన్వీనర్ శేరిగే శ్రీను,



జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, నమిలే సర్పంచ్ మమత రమేష్, చల్లూరి ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, రేణుకుంట ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రారంభానికి ముందు రాజాపేట మాజీ సర్పంచ్ బిళ్ళకుదురు బాలయ్య మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన సేవలను గుర్తు చేశారు.

# విద్యార్థిని వాతలు వచ్చేలే టీచర్ దండన

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఓ విద్యార్థిని పాఠశాల టీచర్ వాతలు వచ్చేలా దండించిన విషయం ఆలస్యంగా వచ్చింది. ఈ విషయాన్ని ఫిర్యాదు చేశారు. ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి వీపుపై కర్రతో వాతలు వచ్చేలా దండించడంతో ఆగ్రహానికిలోనై తండ్రి పాఠశాల వద్దకు వెళ్లగా దండించిన ఉపాధ్యాయుని పాఠశాల రెస్పాండెంట్ దశరథ సూచనలతో ప్రధానోపాధ్యాయురాలు లలిత దాచి పెట్టారు. గతంలో పిల్లలపై అబాండాలు, విద్యార్థులను అకారణంగా దండించడం పలు సంఘటనలు చోటుచేసుకున్నాయి. మాంటిసోరి యాజమాన్యం చేస్తున్న ఆగడాలపై అధిక ఫీజు వసూళ్లపై విద్యాశాఖ స్పందించకపోవడంతో కొనసాగుతూనే ఉన్నాయి. గత ఏడాది ఎస్ఎస్‌సి విద్యార్థులకు అధిక పరీక్ష ఫీజు వసూలు చేయగా, ఈ ఏడాది కూడా అధిక ఫీజు వసూలు చేశారు. ప్రత్యేక యూనిఫామ్ పేరుతో పాఠశాల వస్త్ర వ్యాపారం కూడా మొదలుపెట్టారు. ఇప్పటికైనా విద్యాశాఖ స్పందించాలని పలువురు పేరెంట్స్ కోరుతున్నారు.

# జిల్లా ఉత్తమ ఎంపీడీఓకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట ఎంపీడీవోగా చక్కటి విధులు నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలిచిన జ్ఞాన ప్రకాష్ రావు జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికై అవార్డు పొందిన సందర్భంగా శనివారం రాజాపేట ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించి పలువురు అభినందించారు. ఎంపీఓ దినకర్‌తో పాటు రాజాపేట మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.



# సేవారత్న అవార్డు అందుకున్న ఉపేందర్ సింగ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ ఉపేందర్ సింగ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. హెల్పింగ్ హాండ్స్ హైదరాబాదు వారి సౌజన్యంతో వివిధ రంగాలలో సేవలందించినటువంటి ప్రముఖులకు నంది, సేవా రత్న అవార్డులను బహుమతి ప్రధానం చేశారు. రవీంద్రభారతిలో శనివారం సేవా రత్న అవార్డును ఠాగూర్ ఉపేందర్ సింగ్‌కి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవారత్న అవార్డు ప్రకటించి అందించిన వారికి కృతజ్ఞతలు చెబుతూ మరింత సేవ చేసేందుకు ఈ అవార్డు దోహదపడుతుందన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం దళితులకు డప్పుల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పీఏ బోరెడ్డి సంతోష్ రెడ్డి తల్లి మరణించడంతో ఆమె జాపకార్థం తుర్కపల్లికి చెందిన దళితులకు డప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మడిగే వెంకటస్వామి, గడ్డమీది యాదగిరి, తలారి వెంకటయ్య, కోట జగదీష్, కొమ్ము ఎల్లేష్, బిచ్చల బాల నరసయ్య, కీసర ఉప్పలయ్య, బిచ్చాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# ఈఎస్ఐ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉపాధ్యక్షురాలిగా చంద్రకళ

వలిగొండ ప్రభాతవార్త:




ఉమ్మడి నల్గొండ జిల్లా ఈఎస్ఐ డిపార్ట్మెంట్ నాన్ గెజిటెడ్ అధికారుల నూతన కమిటీని శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ భవనంలో నల్లగొండ టీఎన్‌జీఓ అధ్యక్షులు ఎం.శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎం.చంద్రకళను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహమ్మద్ సాజిద్ హైదర్, కార్యదర్శిగా మర్రి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా డి.శిష్ణువర్ధన్, టీ.సుమతి, కోశాధికారి సి.స్వరూపరాణి, కార్యవర్గ సభ్యులుగా పి.రమేష్ రెడ్డి, ఎ.నాగరాణి, ఎం.చిన్న మల్లయ్య, జి.యాదగిరిలను ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి జయరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.మురళి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిలో సమాజం భాగస్వామ్యం కావాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

పాఠశాలల అభివృద్ధిలో సమాజం భాగస్వామ్యం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హోర్ స్పేస్ సంస్థ వారు రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన బాలికల టాయిలెట్స్‌ను సహకారం అందించిన దాతలు తునికి మహేందర్ రెడ్డి కుమారుడు, తునికి కౌశిక్ రెడ్డి, ఆలపాటి ఆంజనేయులు కుమారుడు ఆలపాటి రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్, ఉపసర్పంచ్ గోపి మనోహార్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గుర్రాల కలమ్మ ఉప్పలయ్య, ప్రధానోపాధ్యాయుడు బండారు సత్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి కెనాల్ వద్ద రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



స్కూటీ అదుపుతప్పి కెనాల్ పడి వ్యక్తి మృతి చెందగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో శుక్రవారం చోట ుచేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఎలుగల అరవిందు, బింగి శేషులు స్కూటీపై భువనగిరికి వెళు తుండగా ములకలపల్లి రోడ్డు క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన మూలమలుపు వద్ద కెనాల్‌లో పడడంతో ఎలుగల అరవింద్ మరణించగా బింగి శేషుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమి త్తం శేషును భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చెకుముకి పోటీలో జిల్లా స్థాయికి మూడు పాఠశాలలు ఎంపిక

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త*

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి పాఠశాల విద్యార్థులకు చెకుముకి పోటీలను శనివారం హుజూర్‌నగర్ బాలుర ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. మొ త్తం 16 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఆంగ్లమాద్యమం విభాగంలో హుజూ ర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల మొదటి, రెండు స్థానాలలో విజేతలుగా నిలిచారు. తెలుగుమీడియం విభాగంలోజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బూరుగడ్డ, ద్వితీయస్థానం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అమరవరంలు సాధించారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో మొదటిస్థానంశ్రీచైతన్య టెక్నో పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రెండవస్థానం సాధించారు. మండలస్థాయిలో మొదటి స్థానం పొందిన మూడు పాఠశాలలు, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల బూరుగడ్డ టీంలను పంపిస్తున్నట్లు ఎంఈవో సైదానాయక్ తెలిపారు.



మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ఆంజనేయులు, పాఠశాల హెచ్‌ఎం పోటు జయవాణి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కలకుంట్ల సైదులు, రామకృష్ణ, జార్జ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రభాకర్, అన్వేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.5లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని 1వ వార్డులో సిసి రోడ్డు పనులకు శనివారం పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తన్నీరు మల్లికారు జ్జన్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నసమయంలో 1వ వార్డు దద్దనాలచెరువులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్ నిధుల నుండి మంజూరు చేసిన రూ.5లక్షల నిధులతోఈ సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో మరింత దూసుకుపోతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, నందిగామ శ్రీనివాస్, తమ్మిశెట్టి రాము, పింగళి వీరాంజనేయులు, హనీఫ్,



తమ్మిశెట్టి కొండలు,జక్కుల సుజాత, రాజు, కాలనీవాసులుపాల్గొన్నారు.

# నేరేడుచర్లలో చెకుముకి సైన్స్ సంబరాలు

## - విజేతలకు బహుమతుల ప్రదానం

*నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త*

జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తెలంగాణవ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు 2024లో భాగంగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం మండలస్థాయిలో నిర్వహించి విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్‌లుబహుమతులు అందజేశారు. మండల ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం విభాగాలలో సైన్స్‌టాలెంట్ పరీక్షలునిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ 11 ఉన్నతపాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల దిర్శించర్ల విద్యార్థినిలు మొదటి, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్ల విద్యార్థులు ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. తెలుగు మీడియం విభాగంలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మేడవర ం, ద్వితీయ బహుమతి జిల్లాపరిషత్ హైస్కూల్ దాచారం పాఠశాలలు గెలుచుకున్నారు. ద ప్రైవేట్



విద్యాసంస్థల విభాగం నుండి మొదటి బహుమతి పినాకిల్ హైస్కూల్, ద్వితీయ బహుమతి ప్రగతి విద్యాలయం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక నేరేడుచర్ల మండల కన్వీనర్, న్యాయవాది చిత్రం విశ్వనాధ్, కో కన్వీనర్ శ్రీను, ఆయా పాఠశాలల విజ్ఞానశాస్త్రఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎం.మాధవి, ఎన్.విజయ్‌కుమార్, సత్యనారాయణ, శ్యామ్, జానయ్య, సైదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అజీమ్, సైదా, పి.డి.రవి, వెంకటేశ్వరరావు, నరసింహారావు, రషీద్, కల్పన, నగేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరులస్ఫూర్తితో మానవ హక్కుల వేదికను బలోపేతం చేస్తాం

## నిరుపేదలకు ఇండ్లస్థలాలు పంపిణీ చేయాలి

## రాష్ట్ర కార్యవర్గసభ్యులు మోహన్

*నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త*

అమరులస్ఫూర్తితో మానవ హక్కుల వేదికను బలోపేతం చేస్తామని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.మోహన్ అనా న్నరు. శనివారం నేరేడుచర్లలో ముత్యాలమ్మ గుడి వద్ద సర్వేనెం.234, 244లలో ఇండ్ల స్థలాలకోసం పోరాడుతున్న నిరుపేదల సమక్షంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటి ఆధ ్వర్యంలో మానవ హక్కులవేదిక 25 వసంతాల ప్రస్థానం సభను జిల్లా అధ్యక్షుడు చింతమల్ల గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హక్కులపోరాటంలో అనేక ఆటుపోట్లను తట్టుకొని సామాన్య ప్రజాగొంతుకగా హెచ్‌ఆర్‌ఎఫ్ నిలబడిందన్నారు. 25 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. బాలగోపాల్, బుర్రరాములులాంటి అనేకమంది నాయకులు తమ చివరి శ్వాసవరకు నిబద్ధతతో హక్కుల ఉద్యమంలో పనిచేశారని, వారి ఆశయసిద్ధికోసం తమ సంస్థ నిత్యం కృషిచేస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలో హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నట్లుగా తెలిపారు. నేరేడుచర్లలో సర్వేనెం. 234, 244లలో కొని న్ని ఏళ్లుగా ఇండ్ల స్థలాల కోసం గుడిసేలు వేసుకొని




పోరాడుతున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ యంత్రాంగం మేలో ్కని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లస్థలాల కోసం అవసరమైతే 200మంది పక్షాన న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.నరేందర్, అద్దంకి దశరథ, వాస పల్లయ్య, అడ్వకేట్ జి.ఎం.ఎన్.ప్రసాద్, సందె సత్తమ్మ,మాలాంబి, వాస కరుణాకర్, రంగయ్య, మల్లేశ్వరి, లక్ష్మి మ్మ, పావని, శ్యామల, మంగమ్మ, సయ్యద్, హుస్సేన్, బుచ్చమ్మ, రెడ్డిపల్లి కోటమ్మ తదితరులుపాల్గొన్నారు.

# పశువులకు గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని వేపలసింగారం గ్రామంలో పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల చికిత్సశిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరం ద్వారా 58 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరిగిందని హుజూర్‌నగర్ ఉన్నత వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్‌రూపకుమార్ తెలిపారు. రైతులు, గ్రామీణ ప్రజలు తమ పశువులకు వచ్చే వ్యాధులను పశువైద్యశాలలో సంప్రదించి చికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి కిరీటి సతీష్‌పాల్‌రాజుకు సన్మానం

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 27 ప్రభాతవార్త*



కళారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు మార్వెల్ బుక్ వరల్డ్ రికార్డులో పేరు నమోదుతోపాటు కీర్తి కిరీటి బిరుదు పొందిన జిల్లా విద్యుత్ అధికారి, కళాకారుడు చిట్యాల సతీష్‌పాల్‌రాజుకు హుజూర్‌నగర్ స్పందన నాట్యకళామండలి ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో శనివారం సత్కరించారు. రిపబ్లిక్ డే ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని గాంధీపార్క్ వద్ద సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సతీష్‌పాల్‌రాజు సన్మానించి ఆయన కళారంగానికి చేస్తున్న సేవలు, వేసిన నాటకాలను ఈ సందర్భంగా ప్రస్తావించి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్రనాటక సమాజాల సమై క్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి పిచ్చయ్య, జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ధర్మారి వెంకటేశ్వర్లు, జానపద కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ, కొట్టు బాబు, గుండు వెంకటేశ్వర్లు, సాదా వీరమణి, షేక్ ముస్తఫా, బోనగిరి ప్రకాశ్‌బాబు, బత్తిని ధర్మయ్యగౌడ్‌లు పాల్గొనగా దైదా వెంకన్న, హమీద్‌ఖాన్, దాచేపల్లి లక్ష్మి, బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహాం, కందుకూరి యాదగిరి తదితరులు సతీష్‌పాల్‌రాజును అభినందించిన వారిలో ఉన్నారు.

# ఉత్తమ అవార్డ్ గ్రహీత శ్రీనివాసరెడ్డికు ఘన సత్కారం

*మేళ్లచెరువు జనవరి 27 ప్రభాతవార్త*

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డ్ గ్రహీత, సూపరిండెంట్ జోగి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈకార ్యక్రమంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, జిపి కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీల్యానాయక్‌తండా గ్రామపంచాయితీ రికార్డులు స్వాధీనం

మఠంపల్లి జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని భీలా ్యనాయక్‌తండా గ్రామపంచాయితీకి సంబంధించిన చెక్‌బుక్స్, ఓచర్లు, ఎంబి రికార్డులను శనివారం కోదాడ డివిజనల్ డీఎల్‌పివో శ్రీరాములు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ బాణోతు శాంతి, ఉప సర్పంచ్ కృష్ణలు గ్రామాభివృద్ధికి మంజూరైన నిధులను డ్రాచేశారని, గత మూడు రోజులక్రితం పలువురు స్థానికులు జిల్లా కలెక్ట రక్కు ఫిర్యాదు చేశారు. సిసి రోడ్ల నిర్మాణం, మురుగు కాలువలు, ఆర్థికసంఘం అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని విచారణజరిపించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్‌పివో విచారణకు రాగా పంచాయితీ పద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు నిరసన తెలిపేందుకు డీఎల్‌పివోను అడ్డుకునేందుకు సిద్ధం కావడంతో కార ్యదర్శి ద్వారా మండల పరిషత్ కార్యాలయంనకు రికార్డులు తెప్పించి స్వాధీనం చేసుకోవడం జరి గింది.

# రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్దితో వ్యవహరించాలి

### .ఆర్డీవో బి.చెన్నయ్య

త్రిపురారం,27 జనవరి,ప్రభాతవార్త:

పట్టభద్రుల ఓటు నమోదు కొరకు వచ్చిన ధరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా వెంటనే చేపట్టాలని, వాటిపై సమగ్ర విచారణ చేసి అంతర్జాలంలో నిక్షిప్తం చేయాలని మిర్యాలగూడ ఆర్డీవో బి. చెన్నయ్య అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ , ప్రజావాణి పౌరసరఫరాల శాఖపై తహసీల్దార్ గాజుల ప్రమీల , సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పలు రకాల రెవెన్యూ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ధరఖాస్తుదారులతో సమస్యపై సమగ్రంగా ఆరాతీసి ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ జరపాలన్నారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించడంతోపాటు,బినామీ డీలర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఆర్ఐలు గుండెబోయిన సైదులు యాదవ్, వంగూరి ఝాన్సీ , సిబ్బంది పిట్టల నరసింహ, నరేష్ తదితరులు ఉన్నారు.



సర్వే నెంబర్ 335పై సమగ్ర నివేదిక ఇవ్వండి:

మండలంలోని అంజనపల్లి రెవెన్యూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 335కు సంబందించి రైతులనుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి , సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆర్డీవో బి.చెన్నయ్య తహసీల్దార్ గాజుల ప్రమీలను ఆదేశించారు గ్రామానికి చెందిన పలువురు రైతులు ఈ మేరకు ఆయనకు వినతి పత్రం సమర్పించారు.

## సిఎంఆర్ నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

త్రిపురారం,27 జనవరి,ప్రభాతవార్త:



కస్టమ్స్ బిల్లింగ్ బియ్యం (సిఎంఆర్) లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తహసీల్దార్ గాజుల ప్రమీల మిల్లర్లను ఆదేశించారు. శనివారం స్థానిక వెంకటసాయి రైస్ మిల్లుతో పాటు మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో గల సత్యసాయి రైస్‌మిల్లును పరిశీలించి ,గోడౌన్ నిల్వలను , సిఎంఆర్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను త్వరలో పూర్తి చేయాలన్నారు. అనంతరం స్థానిక పాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ చౌకధరల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని రేషన్ షాపులలో డీలర్లు సమయపాలన పాటించి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. మండలంలో వివిధ కారణాలతో ఖాళీగాఉన్న 8రేషన్ షాపులలో చనిపోయిన వారి స్థానంలో వారి వారసుల ఎంపికకు ఖాళీల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆమె తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఈనెల 28 ఆదివారం ఉదయం 10గం. నుండి మధ్యాహ్నాం1 గంట వరకు విదు ్యత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నూతనకల్,27 జనవరి,ప్రభాతవార్త:



పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 నవంబర్ 1నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా ఫిబ్రవరి 6లోగా ధరఖాసునత చేసుకోవాలని అన్నారు. ఓటరుగా నమోదు కొరకు డిగ్రీ సర్టిఫికెట్,ఆధార్‌కార్డు, ఓటరు ఐడి కార్డు, పాస్‌పోర్టు ఫోటోతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొని, ఆ ఫామ్‌పై గెజిటెడ్ అధికారులతో ఆటస్టేషన్ చేసి తహసీల్దార్ కార్యాలయంలో సంబందిత అధికారులకు అందజేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిరుద్యోగుల పక్షాన పని చేసే నిజాయతీ గల వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టభద్రులను కోరారు.




## ఉత్తమ అవార్డ్ గ్రహీత ఆనందనాయక్‌కు ఘన సన్మానం

మేళ్లచెరువు జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం జిల్లాస్థాయి ఉత్తమ అవార్డ్ గ్రహీత, ఏఎస్ఐ ఆనందనాయక్‌ను ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌యాదవ్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాలొ ్గన్నారు.

## వైభవంగా విష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా విష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, సప్తహారతులు, పల్లకీసేవలు, దైవనామస్మరణ భజన లు, గుడిసేవలు అత ్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ప్రతిభ కనబరిచిన రమణ

నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త



ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన డప్పు కళాకారిణి నన్నెపంగ రమణ పాల్గొని ప్రతిభ ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ డాక్ టర్ మామిడి హరికృష్ణ, శకటం ఇంఛార్జ్ విశ్వకర్మ సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ అందె భాస్కర్ సౌజన్యంతో ఢిల్లీలో గణతంత్ర వేడుకలలో ఏర్పాటు చేసిన చాకలి అయిలమ ్మ, రాంజీ గోండు, కొమురం భీమ్‌ల శకటం వెంట కళాబృందంతో కలిసిడప్పు కొట్టే అవకాశం వచ్చిందని ఆమె అన్నారు. రమణ తన భర్త సంసోను సహకారంతో డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ దగ్గర శిక్షణ తీసుకొని డప్పు కళారంగంలో రాణిస్తుంది. గణతంత్ర వేడుకలలో పాలొ ్గనటం పట్ల కుటుంబసభ ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు రమణకు అభినందనలు తెలిపారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త



ఉత్తమ కమీషనర్‌గా ఎంపికైన నేరేడుచర్ల మున్సిపాలీ ్ట కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును శనివారం బిఎస్పీ పార్టీ ఆధ ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ కమీషనర్‌గా కలెక్టర్ నుండి అవార్డ్ పొందడం పట ్ల హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ కమీషనర్‌గా అవార్డ్ పొందడం ఉత్తమ సేవలకు నిదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్‌బాబు, తక్కెళ్ల నాగార్జున, అమరవరపు వెంకటేశ్వర్లు, బొజ్జ పవన్, బచ్చలకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌కు క్రీడాసామాగ్రి అందజేత

కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త

సత్యసాయి సేవాట్రస్టు వరంగల్ వారి ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని, కథల పుస్తకాలను పంపిణీ చేసారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా సేవాట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పుస్తక పఠనం తగ్గిపోయిందని, విద్యార్థులు ప్రతిరోజు కనీసం ఒక గంట తప్పనిసరిగా పుస్తకం చదవాలని కోరారు. తద్వారా ఏకాగ్రత పెరగడంతోపాటుగా విలువలతో కూడిన విద్యాభ్యాసం జరుగుతుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో రూ.13వేల విలువైన క్రీడాసామాగ్రి, రూ.3 వేల విలువైన కథల పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి రాజు, సర్పంచ్ భట్టు శ్రీనివాస్, ట్రస్టు సభ్యులు బ్రహ్మదేవర లలిత, భూసాని మధులిక, పల్లెర్ల చైతన్య, శ్రీలక్ష్మి, ప్రసూన, మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## గూడూరులో వాహనాల తనిఖీ



గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలో శనివారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై సబ్‌స్టేషన్ సమీపంలో ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సెకండ్ ఎస్ఐ ప్రవళిక ఆధ్వర్యంలో పోలీసులు ఆ మార్గంలో వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేసారు. సంబంధిత పత్రాలను పరిశీలించారు. వాహనాల తనిఖీతో కొంతమంది పోలీసుల కంట పడకుండా దూరంగా తమ వాహనాలను నిలుపుకొని ఆ తర్వాత వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవళిక మాట్లాడుతూ వాహనాల తనిఖీని రొటీన్ ప్రక్రియగా కొనసాగిస్తామని, ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా తమ వెంట సంబంధిత ధృవ పత్రాలను ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా శనివారం వాహనాల తనిఖీ సందర్భంగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు.

## 31న గూడూరు మండల సభ

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

ఈనెల 31న గూడూరు మండల సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ఎంపిపి బానోతు సుజాత అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఇదిలా ఉండగా సర్పంచ్‌ల పదవీ కాలం ఈనెల 31తో ముగుస్తున్నందున సర్పంచ్‌లను శాలువాలతో సత్క రించి మండల సభలో వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

## మిర్చి జీరోదందాకు మార్కెట్ అధికారుల అండ

కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త

మండలంలో కొనసాగుతున్న మిర్చి జీరోదందాకు మార్కెట్ అధికారులు అండగా నిలుస్తున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. సీజన్ ప్రారంభమై నెలరోజులు కావస్తున్నప్పటికీ మిర్చి మార్కెట్‌ను ప్రారంభించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. చర్చల పేరుతో రోజులు గడుపుతున్న తీరు అధికారులు దళారులకు అండగా నిలచే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ట్రేడింగ్ కంపెనీలు, దళారులు నెలరోజులుగా రైతుల నుండి నేరుగా మిర్చి కొనుగోలు చేస్తున్నా మార్కెట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. మార్కెట్ ఆదాయానికి రూ.లక్షల్లో గండి పడుతున్నా అధికారులు చోద్యం చూడడం విడ్డూరంగా ఉందన్నారు. జీరో దందా వల్ల హమాలీలు, దడువాయిలు నష్టపోతున్నారన్నారు. మిర్చి రైతులను మోసం చేయడమే కాకుండా అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ కటింగ్ పేరుతో రూ.3 చొప్పున వసూలు చేస్తున్నప్పటికీ మార్కెట్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## చెకుముకి విజేతలకు బహుమతులు



కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి రాత పరీక్ష పోటీలను ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఏడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనగా అందులో ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు బి.ప్రణీత్, బి.గ్రేస్ రాజ్ పాల్, ఎ.వంశీకృష్ణ, జిల్లా స్థాయికి ఎంపిక కగా తెలుగు మీడియం విభాగం నుండి ఎదుళ్ళపల్లి జడ్పి పాఠశాలకు చెందిన కె, నవ్య జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు జనవిజ్ఞాన వేదిక కొత్తగూడ మండల అధ్యక్షులు డాక్టర్ వులుసం సాంబయ్య, ప్రధానకార్యదర్శి బూర్క రాకేష్ శర్మ తెలిపారు. విజేతలకు హెచ్ఎం తోలెం.దేవదాసు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకన్న చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు రేగ పాపయ్య, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, ఆట బాధ్యులు డి పాపయ్య, గట్టి సమ్మయ్య, జుమ్మలాల్, సువర్ణపాక సుబ్బా రావు, సైన్స్ సబ్జెక్ట్ ఫోరం సుధాకర్, సంధ్యారాణి, శ్రీలత, సుకన్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కోల్పోయిన కుటుంబానికి సాయం



కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

ఇటీవల కొత్తగూడ గ్రామపంచాయితీలోని కిషా ్టపురం గ్రామంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్ తో నిరుపేద గిరిజన రైతు బంగారి సమ్మయ్య ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. అదితెలుసుకున్న జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లెల రణధీర్ నేతృత్వంలో నిత్యవసర సరుకులు చెద్దర్లు, బియ్యం, వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘం ముసాయిదా, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితులకు న్యాయం చేయాలి

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త

గూడూరు శివారు చంద్రుగూడెం ప్రాంతంలోని భూబాధితులను



ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మానుకోట జిల్లా ఇంచార్జి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేసారు. చంద్రుగూడెంలో ఏకలవ్య ఆదర్శ పాఠశాల భవన నిర్మాణం పేరుతో గత యాభైయేళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనుల భూములను గత ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకున్నారని, దీంతో ఆ గిరిజన కుటుంబాలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని మంత్రికి విన్నవించారు. భూములు కోల్పోయిన సదరు గిరిజనులకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా ఏజెన్సీలో గిరిజనేతర రైతులు కూడా అనేక భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటికి పరిష్కారం దిశగా కూడా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీసెల్ నాయకుడు ఎండి యాకుబ్‌పాషా, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## చెకుముకిలో జెడ్పీ హైస్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త



జన విజ్ఞానవేదిక మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని అన్ని యాజమాన్యాల క్రింద పని చేస్తున్న ఉన్నత పాఠశాలల నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనగా అందులో ఆంగ్ల మాధ్యమంలో అయోధ్యాపురం, గూడూరు, పొనుగోడు హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, అదేవిధంగా తెలుగు మాధ్యమంలో బాలికల ఎహెచ్ఎస్ గూడూరు, జెడ్పీ హైస్కూల్ గూడూరు, తీగలవేణి విద్యార్థులు వరసగా మూడు బహుమతులు సాధించినట్లు జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు వెల్లడించారు. నోడల్ హెచ్ఎం చీర భిక్షపతి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో జవివే ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

కొత్తగూడ జనవరి 27 ప్రభాతవార్త

ప్రేమించి పెళ్లి కి నిరాకరించిన సంఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేలుబెల్లి గ్రామానికి చెందిన యువతిని ఆదే గ్రామంలో ఉంటున్న జెల్లాల ప్రశాంత్ అనే వ్యక్తి మూడు సంవత్సరాల నుండి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి శారీరకంగా వాడుకొని ఇప్పుడు పెళ్లికి నిరాకరించాడని యువతి పిర్యాదు ఇవ్వడంతో జెల్లెల ప్రశాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లా కేంద్రంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ పేద మహిళలు కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు కోమటిరెడ్డి ప్రతీక్ పౌండేషన్ ద్వారా కుట్టుమిషన్ అంద చేస్తానని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ 30 రోజుల పాటు 60 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా నిర్వహించనున్నట్లు తెలిపారు. కుట్టు శిక్షణా పొందిన మహిళలకు ప్రభుత్వం శాఖల ద్వారా పనులు కల్పించ నున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలు 20 రకాలుగా గుర్తించి శిక్షణా అంద చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ



శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బగొని రమేష్‌గౌడ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్‌రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణ వేణి, మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్ బాబా, ఎండి సర్వర్, బషీరుద్దీన్, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ నూతన ఎస్ఐగా డి.మహేందర్‌లాల్ బాధ్యతలు స్వీకరణ



**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ నూతన ఎస్ఐగా డి.మహేందర్ లాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా కుశాయిగూడా ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ కుశాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి పైరవీలకు తావులేదని అన్నారు. 2014 బోజ్ మొదటి పోస్టింగ్ మెడిపల్లి తరువాత నెరడ్‌మెట్, ఎల్‌బీనగర్, కుశాయిగూడ ట్రాఫిక్ నుండి ఇక్కడి బదిలీ అయినట్లు అయన తెలిపారు.

# వీగిపోయిన అవిశ్వాస తీర్మానం



## హాజరు కాని కౌన్సిలర్లు

## అవిశా ్వసం నెగ్గలేదని కలెక్టర్ వెల్లడి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** కొద్ది రోజులుగా సూర్యాపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై అసమ్మతి వర్గం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. సభ్యులు హాజరు కాకపోవడంతో అవిశా ్వసం వీగిపోయినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. అసమ్మతివర్గం అవిశ్వాస తీర్మానం పెట్టాలని అందజేసిన ధరఖాస్తు మేరకు సెక్షన్ 37 మున్సిపల్ యాక్టు ద్వారా ఇచ్చిన నోటీస్ ప్రకారం శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్‌పై ఉదయం 11 గంటలకు, వైస్ చైర్మన్‌పై మద్యాహ్నం 1 గంటకు అవిశ్వాస ఓటింగ్ చేపట్టాల్సి ఉండగా ఇరువర్గాల సభ్యులెవరూ హాజరు కాలేదని కలెక్టర్ తెలిపారు. తిరిగి



మద్యాహ్నం 3 గంటలకు చైర్మన్‌పై, సాయంత్రం 4 గంటలకు వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ సభ్యులు హాజరు కాలేదు. దీంతో 1965 యాక్టు సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ద్వారా అవిశ్వాస ం నెగ్గలేదని కలెక్టర్ వెల్లడించారు. చైర్మన్, వైస్ చైర్మన్ అవిశా ్వస తీర్మానంపై మున్సిపల్ యాక్టు ప్రకారం అరగంట సమయం కూడా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్‌వో కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చైర్మన్, వైస్ చైర్మన్‌పై 32 మంది వార్డు కౌన్సిలర్లు నిఖిల దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని విన్నవించారు. అవిశ్వాస తీర్మానం నోటీస్‌ఐ సంతకాలు చేసిన 32 మంది కౌన్సిలర్లు హాజరు కాలేదు. కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి శిబిరంలోని 32 మందిలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అక్కడికి రాకపోవడంతో మిగిలిన 31 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో వీగిపోయినట్లు కలెక్టర్ ప్రకటించారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**నకిరేకల్, జనవరి 27, ప్రభాతవార్త**

జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ నకిరేకల్ మండలంలోని ఎరువుల దుకాణాలను శనివారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఎరువుల దుకాణం యజమానులంతా తమరి యొక్క ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా అమ్మకాలను జరపాలని, అదేవిధంగా ఎప్పటికప్పుడు నిలువలను సరిచూసుకోవాలని ఎరువులు దుకాణ యజమాలను ఆదేశించారు. ఈపాస్ మెషిన్ యొక్క విలువలను అదేవిధంగా ఫిజికల్ స్టాక్ సరిచూసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను చేయాలని, ఎరువుల డీలర్లకు అందరికీ ఆదేశించారు. ఈతనిఖీలు మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా

## శివన్నగూడ రిజర్వాయర్‌కు బస్వాపూర్ నుంచి గోదావరి జలాలను తీసుకువస్తా : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 27 ప్రభాతవార్త :** మునుగోడు నియోజవకర్గ ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణపురంలోని కోతులాపురం, చిమిర్యాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీల భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సమస్య తీర్చడానికి బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా శివన్నగూడెం రిజర్వాయర్‌లోకి నీళ్లు తీసుకువస్తానన్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఈ రిజర్వాయర్‌కు కృష్ణా నది నుంచి నీళ్లు వస్తాయని, ఒకవేళ కృష్ణా నదిలో నీరు లేని సందర్భంలో కూడా బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి నేరుగా రాచకొండ ప్రాంతంలో ఒక రిజర్వాయర్‌ను ఏఆర్పటు చేసుకుని అక్కడి నుంచి శివన్నగూడెంకు గోదావరి నీళ్ల తరలించుకుని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకునే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. అనతంరం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. బాలికల పాఠశాల వద్ద రాత్రి సమయంలో పోలీసులు గస్తీ నిర్వహించాలని ఆయన సూచించారు.



# ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విష్ణు



**హాలియా, ప్రభాతవార్త. జనవరి 27:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన మాదక ద్రవ్య వ్యసనం అదుపు, నిర్మూలన అనే అంశంపై ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో హాలియాలోని హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి ఎన్.విష్ణు తండ్రి ఎన్.గోపినాయర్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈసందర్భంగా కలెక్టర్ దాసరి హరిచందన,, ఐపీఎస్ చందన దిప్తీలు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపినాయర్‌లు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.